ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 27-09- 2026 | సంపుటి: 17, సంచిక: 176, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు

మంజూరు చేస్తాం

సిరిసిల్ల సభతో ఉత్తర భారతదేశ రాజకీయాలలో మార్పు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్ కు లేదు

మంత్రి శ్రీధర్ బాబు

యువరాజు కోటను బద్దలు కొడుతాం

మంత్రి అడ్లూరి



రాజన్న సిరిసిల్ల (జగిత్యాల)
సెప్టెంబర్ 26, ప్రజాకలం, ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించనున్న బారి బహిరంగ సభతో ఉత్తర భారతదేశ రాజకీయాల్లో భారీగా మార్పులు రానున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం సిరిసిల్లలో సాయి మణికంఠ గార్డెన్స్ లో ముఖ్యమంత్రి సభకు సంబంధించిన జన సమీకరణ పై కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు.కాగా ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా

తరువాయి 2వ పేజీలో...

పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు

ఏఐ టెక్నాలజీని వినియోగించుకోవాలి

ప్రపంచ పటంలో రాష్ట్ర పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలి

ఏఐ, డిజిటల్ టెక్నాలజీతో టూరిజం రంగానికి కొత్త ఊపు

పీపీపీ విధానంలో మౌలిక వసతులు, పెట్టుబడుల ప్రోత్సాహం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

శిల్పారామంలోని సాంప్రదాయ వేదికలో ప్రపంచ పర్యాటక దినోత్సవం-2026 వేడుకలు

హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజాకలం) :

తెలంగాణ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లను విస్తృతంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రకృతి, చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంపదకు నిలయమైన తెలంగాణను ప్రపంచ పర్యాటక పటంలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. "డిజిటల్ అజెండా – ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పర్యాటక రంగానికి కొత్త రూపు" అనే ఇతివృత్తంతో ప్రపంచ పర్యాటక దినోత్సవం-2026 వేడుకలు శనివారం శిల్పారామంలోని సంప్రదాయ వేదికలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఈ ఏడాది పర్యాటక దినోత్సవ ఇతివృత్తమైన "డిజిటల్ అజెండా – ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పర్యాటక రంగానికి కొత్త రూపు" ప్రాధాన్యతను వివరిస్తూ, ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా మన పర్యాటక రంగాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పర్యాటకాన్ని గ్లోబల్ వేదికపై ఆవిష్కరించే నూతన వెబ్‌సైట్‌ను, అద్భుత చిత్రాలతో రూపొందించిన కాఫీ టేబుల్ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. రాష్ట్రంలో హెల్త్, ఆలయ, గ్రామీణ, ప్రకృతి పర్యాటక రంగాలకు అపారమైన అవకాశాలున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. వికారాబాద్‌లో వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని గుర్తుచేశారు. టైగర్ రిజర్వులు, అడవులు, జలపాతాలు, ప్రాచీన ఆలయాలు, నగరంలోని చారిత్రక కట్టడాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని, ప్రశాంతతను కోరుకునే వారికి

తరువాయి 2వ పేజీలో...



తెలంగాణను దేశంలోనే
అగ్రశ్రేణి పర్యాటక గమ్యస్థానంగా

తీర్చిదిద్దుతాం

రూ.50 వేల కోట్ల పెట్టుబడులు..
5 లక్షల మందికి ఉపాధి లక్ష్యం
టూరిజం పాలసీతో తొలి ఏడాదిలోనే
రూ.22,174 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు
రివర్స్ టూరిజంతో ఆదివాసీలకు
హైదరాబాద్ పర్యాటక ప్రాంతాల
సందర్శన: మంత్రి జూపల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజాకలం):

తెలంగాణను దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణ టూరిజం పాలసీ 2025-30 ద్వారా రాష్ట్రంలో

తరువాయి 2వ పేజీలో...

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు

"భారత రత్న" ఇవ్వాలి

ఢిల్లీలో విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి - కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజాకలం): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను నిజం చేసి ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఢిల్లీలో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా శనివారం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని విప్రో సర్కిల్ లో ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. కొన్ని సమయాల్లో రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

నవంబర్ రెండోవారంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

2027 వర్షాకాలానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి

అక్టోబర్ 5న సీడబ్ల్యూసీ సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందుకు డిజైన్లు

భద్రత, నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పనులు

మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజాకలం):

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమగ్ర పునరుద్ధరణ పనులను నవంబర్ రెండోవారంలో ప్రారంభించి, 2027 వర్షాకాలానికి

తరువాయి 2వ పేజీలో...

ఆడబిడ్డల సంక్షేమానికి అండగా ప్రజా ప్రభుత్వం

ఇందిరమ్మ చీరలు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

దసరా నాటికి ఆర్టీసీ బస్ డిపో - ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి, సెప్టెంబర్ 26
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

రాష్ట్రంలోని ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ ముందడుగు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని రంగంపల్లి ఆర్.ఆర్ గార్డెన్స్ లో ఇందిరా మహిళా కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి పట్టణ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అనంతరం నియోజకవర్గానికి చెందిన 367 మంది లబ్ధిదారులకు రూ.1.65 కోట్లకు పైగా విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,91 మందికి రూ.91.10 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా నాణ్యమైన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని,రూ.5 కోట్లతో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. మహిళలను ఆర్థికంగా సాధికారత దిశగా నడిపించేందుకు పెట్రోల్ బంకులు,



ఇందిరమ్మ బస్సులు,ఇందిరా మహిళా క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. విద్యా, వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు పెంచి మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు.ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నియోజకవర్గ మౌలిక వసతుల కల్పనలో భాగంగా హ్యామ్ రహదారి,బైపాస్ రోడ్డు పనులను వేగవంతం చేశామని,ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణాన్ని పూర్తి చేసి దసరా నాటికి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కమిషనర్, కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,సింగిల్ విండో చైర్మన్లు,పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కలం కౌంటర్



జగిత్యాల పర్యాటక వైభవం

ప్రకృతిని కాపాడుతూ ప్రయాణిద్దాం

చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంగా జగిత్యాల జిల్లా

తెలంగాణ పర్యాటక వైభవంలో జగిత్యాల జిల్లా ప్రత్యేక స్థానం

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం









జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాకలం)

కొత్త ప్రాంతాలను చూడాలనే ఆసక్తి, అక్కడి ప్రజల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు మధురానుభూతులను మిగిల్చడం తో పాటు , రోజు వారి జీవన ప్రయాణంలో ఒత్తిడినితగ్గిస్తూ , మన పరిజ్ఞానాన్ని విస్తరింపజేస్తాయి. విభిన్న ప్రాంతాల సంస్కృతులను పరిచయం చేస్తాయి. ప్రకృతి అందాలను ఆస్వాదించే అవకాశం కల్పిస్తాయి. చరిత్రను తెలుసుకునే మార్గాన్ని చూపుతాయి. అయితే పర్యాటకం తో పాటు బాధ్యత కూడా



ఉండాలి. మన ప్రయాణం వల్ల ప్రకృతికి, చారిత్రక కట్టడాలకు, స్థానిక ప్రజల జీవన విధానానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పర్యాటకుడి పైనా ఉంది. పర్యావరణహిత, బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా భావితరాలకు మన సహజ, చారిత్రక, సాంస్కృతిక సంపదను అందించవచ్చు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక వైభవాన్ని గుర్తుచేసుకోవడం సముచితం. తెలంగాణలో చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలకు కొదవలేదు. వాటిలో జగిత్యాల జిల్లాకు ప్రత్యేకమైన స్థానం ఉంది.

తరువాయి 4వ పేజీలో...

పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు

ఏఐ టెక్నాలజీని వినియోగించుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ సరైన వేదిక అని పేర్కొన్నారు. వీటిని అంతర్జాతీయంగా సరైన రీతిలో మార్కెటింగ్ చేయాలని అధికారులకు సూచించారు.

పీపీపీ విధానంలో ప్రాజెక్టులు, బడ్జెట్ పెంపు:

గతంతో పోలిస్తే ఈసారి పర్యాటక రంగానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. సందర్శకుల భద్రత, నాణ్యమైన వసతులకు తమ పాలసీలో పెద్దపీట వేసినట్లు చెప్పారు. ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం పద్ధతిలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి, భారీగా పెట్టుబడులను ఆకర్షించాలని స్పష్టం చేశారు. వారంలో ఐదు రోజులు తీవ్ర ఒత్తిడితో పనిచేసే హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను పర్యాటకం వైపు మళ్లించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఇందుకోసం పర్యాటక శాఖ మంత్రి, కార్యదర్శి కలిసి ప్రముఖ ఐటీ కంపెనీల సీఈఓలు, పర్యాటక ప్రాజెక్టుల నిర్వాహకులతో త్వరలోనే సమావేశం కావాలని ఆదేశించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు 'టూరిజం కూపన్లు' అందించి వారాంతాల్లో తెలంగాణలోని ప్రకృతి ప్రాంతాలను సందర్శించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పర్యాటకం అనేది కేవలం వినోదం మాత్రమే కాదని, విభిన్న సంస్కృతుల సమ్మేళనానికి అద్దం పడుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. పర్యాటక శాఖ చేపడుతున్న నూతన కార్యక్రమాలను అభినందిస్తూ, తెలంగాణ పర్యాటక కీర్తి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలంగాణ పర్యాటక శాఖకు సంబంధించిన పలు నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పునర్ రూపకల్పన (రీడిజైన్) చేసిన తెలంగాణ టూరిజం వెబ్‌సైట్, ఆన్‌లైన్ హోమ్‌స్టే రిజిస్ట్రేషన్ విధానం, కొత్త టూరిజం ట్రైలర్లు, ఇంటరాక్టివ్ AR/VR ఆధారిత లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, తెలంగాణ పర్యాటక ప్రాంతాలపై కాఫీ టేబుల్ బుక్, My Telangana, My Story, My Destination అంశంపై వీడియో/పోస్టర్, ఎకో టూరిజంపై వీడియో ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ నిఖిల్ దాస్, పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ పురావస్తు శాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. "ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ డిజిటల్ టెక్నాలజీ – ది ఫ్యూచర్ ఆఫ్ టూరిజం", ఎకో టూరిజం, ఫిల్మ్ టూరిజం, స్పోర్ట్స్ టూరిజం, హెరిటేజ్ టూరిజం తదితర రంగాల్లో వస్తున్న మార్పులు, అవకాశాలపై అంశంపై ప్యానెల్ చర్చ జరిగింది. ఈ సదస్సులో యువ టూరిజం క్లబ్‌ల విద్యార్థులు, టూరిస్ట్ పోలీస్, తెలంగాణ దర్శిని, శిక్షణ పొందిన గైడ్స్ , హోమ్‌స్టే పై పలువురు తమ అనుభవాలను పంచుకున్నారు. తర్వాత ఎక్సలెన్స్ అవార్డులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. శిల్పారామంలోని సాంప్రదాయ వేదిక లో ఘనంగా ప్రారంభమైన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు హాజరైన ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ వేడుకల్లో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ గౌతమి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రంజిత్ నాయక్, టీజీఏ డైరెక్టర్ లక్ష్మి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, సాహిత్య అకాడమీ సెక్రటరీ బాలాచారి, సినీ నటులు తిరువరూర్, ఫరియా అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు

"భారత రత్న" ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

మౌనమునిలా దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ అంశాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతామన్నారు. పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించాలని రాజ్యసభ సభ్యులకు సూచించారు. మన్మోహన్ సింగ్ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ముఖ్యమంత్రిగా తనకు గర్వకారణమని తెలిపారు.

భారత దేశం గర్వించదగ్గ జాతిరత్నం

భారత దేశం గర్వించదగ్గ జాతిరత్నం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతోనే ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నట్లు తెలిపారు. రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా ఏ పదవి చేపట్టినా ఆ పదవులకు ఆయన వన్నె తెచ్చారన్నారు. 1991 లో దివంగత ప్రధాని పీవీ నర్సింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పనిచేశారని, అప్పుడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలే దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కోలుకునేలా చేశాయని గుర్తు చేశారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని సీఎం తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన సంస్థలు హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి సేవలు అందిస్తున్నాయని, అలాంటి ప్రాంతంలో మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సముచితం అని భావించామని ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర నెహ్రూ–పటేల్, సోనియా–మన్మోహన్

చరిత్రలో తెలంగాణను రెండు భాగాలుగా చూస్తుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలిపి స్వాతంత్ర్యం అందించిన ఘనత తొలి ప్రధాని నెహ్రూ, వల్లభాయ్ పటేల్ ది అయితే... దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన ఘనత సోనియా గాంధీ, ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ది అని సీఎం గుర్తు చేశారు. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ఆయన చేసిన సంతకాన్ని ఇక్కడ పదిలపరిచామని సీఎం తెలిపారు. మన్మోహన్ సింగ్ ఎన్నో సరళీకృత విధానాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. విద్యా హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ చట్టం, భూసేకరణ, పునరావాస చట్టం 2013 తీసుకొచ్చిన ఘనత సోనియా, మన్మోహన్ సింగ్ ఘనత అని తెలిపారు. భూమి కలిగిన వారితో పాటు భూమిలేని పేదలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని పునరావాస చట్టం ద్వారా హక్కు కల్పించడం గొప్ప విషయమన్నారు. పేదల కోసం ఆయన చేసిన ఆలోచనలు, తీసుకువచ్చిన సంస్కరణలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, మాజీ ఆర్థిక సలహాదారు మోహన్ గురుస్వామి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులలకు నిధులు మంజూరు చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

ఇన్ చార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావుతో పాటుగా సిరిసిల్ల జిల్లాలోని వివిధ మండలాలకు సంబందించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రాజకీయాలలో తీసుకు వచ్చిన మార్పుతో దక్షిణ భారతదేశ రాజకీయాల్లో పెను మార్పులు వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రి సిరిసిల్లలో నిర్వహించబోయే సభతో ఉత్తర భారతదేశ రాజకీయాల్లో పెను మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ మేరకు అవసరమైన నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడ తెలంగాణ తరహా పథకాలను అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పుల వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విచ్చిన్నంగా తయారైనప్పటికీ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న సిరిసిల్లను ఆత్మహత్యల విముక్తి ప్రాంతంగా చేయడంతో పాటు చేతినిండా పని కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఇక్కడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల పై పెట్టిన కేసులు ఎత్తివేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. దేశ రాజకీయాలను మార్చే సిరిసిల్ల సభకు పెద్ద సంఖ్యలో జన సమీకరణ చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు.

కేటీఆర్ కు మాట్లాడే నైతిక హక్కు లేదు..
–మంత్రి శ్రీధర్ బాబు

పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశం పై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్ కు లేదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ నుండి 18 మంది ఎమ్మెల్యేలు గెలుపొందితే 13 మంది ఎమ్మెల్యేలను కేటీఆర్ తన పార్టీలో చేర్చుకొని పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు హామీలు ఇచ్చి నెరవేర్చక పోవడంతో కేటీఆర్ నాయకత్వం విభేదించి అనేకమంది తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే చేరారని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు.

తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్, హరీష్ రావుతో పాటుగా వారి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వేములవాడ నియోజకవర్గ పోరాట స్ఫూర్తి కొనసాగిస్తూ వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 30వ తేదీన సిరిసిల్లలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు పెద్ద సంఖ్యలో జనం సమీకరణ చేయాలని తెలిపారు.

యువరాజు కోట బద్దలు కొట్టాలి
– సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

బీఆర్ఎస్ పార్టీలో యువరాజుగా పిలవబడే మాజీ మంత్రి కేటీఆర్ కోటను బద్దలు కొట్టి వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 30న జరిగే సభ పునాదిగా మారుతుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

సిరిసిల్ల లో 1989 నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇప్పటి వరకు గెలవలేదని అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కార్యకర్తల పై అనేక కేసులు నమోదు అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మంత్రి పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తూ సభను విజయవంతం చేయాలని కోరారు.

కార్యకర్తలు కంకణ బద్ధులై ముందుకు సాగాలి..
–ప్రభుత్వ విప్ విజయ రమణారావు

సిరిసిల్లలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సభకు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కంకణ బద్ధులై ముందుకు సాగి జన సమీకరణ చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు అన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సిరిసిల్లసభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే విధంగా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు.

లక్ష మందితో ముఖ్యమంత్రి సమావేశం..
– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఈనెల 30వ తేదీన సిరిసిల్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభ లక్ష మందితో నిర్వహిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంటింటికి తిరిగి జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణను దేశంలోనే అగ్రశ్రేణి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి...

భారీగా పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా శిల్పారామంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. తెలంగాణకు ఘనమైన చరిత్ర, వారసత్వం, ఆధ్యాత్మికత, సంస్కృతి, ప్రకృతి, వన్యప్రాణులు, వంటకాలు, ఆధునిక పట్టణ ఆకర్షణలు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ లోని వారసత్వ సంపద నుంచి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప దేవాలయం వరకు, వరంగల్, యాదాద్రి, భద్రాచలం, నాగార్జునసాగర్, సోమశిల, నల్లమల అడవులు, జలపాతాల వరకు రాష్ట్రంలో విభిన్న పర్యాటక అనుభవాలకు అవకాశాలున్నాయని వివరించారు.

రూ.50 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యం

తెలంగాణ టూరిజం పాలసీ 2025–30 ద్వారా తొలుత రూ.15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశంతో ఇప్పుడు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు రాబట్టడం, 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకుల రాకలో తెలంగాణను అగ్రశ్రేణి రాష్ట్రాల్లో నిలపడం లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. టూరిజం పాలసీ అమల్లోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రాష్ట్రానికి రూ.22,174 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వాటిని కార్యరూపంలోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పెట్టుబడులతో పాటు పీపీపీ విధానం, ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు.

ఏఐతో పర్యాటక రంగానికి కొత్త రూపు

ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026 ప్రధాన ఇతివృత్తమైన 'డిజిటల్ ఎజెండా & ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పర్యాటక రంగానికి పునఃరూపకల్పన' తెలంగాణకు ఎంతో సముచితమని మంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, డేటా అనలిటిక్స్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ప్రయాణ ప్రణాళికలు రూపొందించడం, బహుభాషా పర్యాటక సహాయం అందించడం, వారసత్వ సంపదను డిజిటల్ విధానంలో పరిచయం చేయడం, వర్చువల్, ఇమ్మర్సివ్ అనుభవాలను అందించడం సాధ్యమవుతుందని చెప్పారు.

కొత్త రూపంలో తెలంగాణ టూరిజం వెబ్‌సైట్

తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌ను పునఃరూపకల్పన చేసి ప్రారంభిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులకు ఆధునిక, సమగ్ర డిజిటల్ వేదికగా ఇది అందుబాటులో ఉంటుందని చెప్పారు. పర్యాటక ప్రాంతాలు, ఆకర్షణలు, టూరిజం ప్యాకేజీలు, కార్యక్రమాలు, ఇతర సేవల వివరాలను పర్యాటకులు సులభంగా తెలుసుకునేలా వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లోని ప్రధాన పర్యాటక ఆకర్షణలను సందర్శించేందుకు వీలుగా హాప్–ఆన్, హాప్–ఆఫ్ పర్యాటక సేవలను కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

ఆదివాసీల కోసం 'రివర్స్ టూరిజం'

పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగంగా 'రివర్స్ టూరిజం – ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' కు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. నగరవాసులు పల్లెలు, ప్రకృతి ప్రాంతాలకు వెళ్లడం మాత్రమే కాకుండా.. అడవి బిడ్డలు సైతం ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వైభవాన్ని ప్రత్యక్షంగా చూసేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా నుంచి 100 మంది ఆదివాసీ/గిరిజన అతిథులను హైదరాబాద్‌కు తీసుకువచ్చి నగరంలోని పర్యాటక ప్రాంతాలను చూపిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ ఆధునిక అభివృద్ధి, చారిత్రక వారసత్వం, నాగరికతలో వచ్చిన మార్పులను వారు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు.

స్థానికులకు ఉపాధి, అవకాశాలు

పర్యాటక రంగంలో యువత, మహిళలు, కళాకారులు, గైడ్లు, ఆతిథ్య రంగ సిబ్బంది, రవాణా నిర్వాహకులు, స్థానిక పారిశ్రామికవేత్తలకు అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గ్రామీణ, పర్యావరణ, సమాజ ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానిక సమాజాలు అభివృద్ధిలో భాగస్వాములై, దాని ప్రయోజనాలను నేరుగా పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి పర్యాటక గమ్యస్థానం స్థానిక ఉపాధి, పారిశ్రామికవేత్తలకు అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

సుస్థిర పర్యాటకానికి ప్రాధాన్యం

పర్యాటక అభివృద్ధి వారసత్వ సంపద, అడవులు, వన్యప్రాణులు, జలవనరులు, సహజ పర్యావరణ పరిరక్షణతో సమన్వయంగా సాగాలని మంత్రి అన్నారు. ప్రాథమిక సౌకర్యాలు, పరిశుభ్రత, కనెక్టివిటీ, భద్రత, అందుబాటును మెరుగుపరుస్తూనే బాధ్యతాయుతమైన, సుస్థిరమైన పర్యాటకాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు.

హోటళ్లు, రిసార్టులు, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, వెల్నెస్, MICE, ఫిల్మ్ టూరిజం, ఆధ్యాత్మిక పర్యాటకం తదితర రంగాల్లో తెలంగాణలో గణనీయమైన అవకాశాలున్నాయని తెలిపారు. ప్రైవేటు రంగం పెట్టుబడులు పెట్టి, నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వంతో కలిసి పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి ఆహ్వానించారు.

ప్రపంచానికి తెలంగాణ కథను చాటిచెబుదాం

తెలంగాణలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న పర్యాటక నిపుణులు, పారిశ్రామికవేత్తలు, గైడ్లు, హోటల్ నిర్వాహకులు, టూర్ ఆపరేటర్లు, కళాకారులు, స్థానిక సమాజాలకు మంత్రి అభినందనలు తెలిపారు. పర్యాటక పరిశ్రమ, స్థానిక సమాజాలు, టెక్నాలజీ రంగం, ఇతర భాగస్వాములతో కలిసి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ఆవిష్కరణాత్మకమైన, సమ్మిళితమైన, సుస్థిరమైన, సాంకేతికత ఆధారిత పర్యాటక వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమన్నారు. "వారసత్వం, సంస్కృతి, ప్రకృతి, ఆధ్యాత్మికత, ఆతిథ్యం, సాంకేతికత–అగ్రశ్రేణి పర్యాటక గమ్యస్థానంగా ఎదగడానికి అవసరమైన అన్ని అంశాలు తెలంగాణకు ఉన్నాయి" అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను స్వీకరిస్తూ విలువైన వనరులను పరిరక్షించడంతో పాటు పర్యాటకుల అనుభవాన్ని మరింత మెరుగుపరచాలని, యువత, మహిళలు, స్థానిక సమాజాలకు మరిన్ని అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అందాలు, వారసత్వం, సంస్కృతి, ఆతిథ్యాన్ని ప్రపంచానికి కలిసి చాటిచెప్పాలని అన్నారు.

నవంబర్ రెండోవారంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి...

ముందే పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మూడు బ్యారేజీల భద్రతను పటిష్టం చేయడంతోపాటు వాటి నిర్వహణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు అవసరమైన డిజైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని తెలిపారు. హైదరాబాద్ బేగంపేట లోకి కుందన్ బాగ్ లో ఉన్న తన అధికారిక క్యాంపు కార్యాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో బ్యారేజీల పునరుద్ధరణ ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు డిజైనర్ రూపొందించిన పునరుద్ధరణ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్–ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో ఉన్న లోపాలను సరిచేయడంతోపాటు పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటును అరికట్టడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని వివరించారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ)తోపాటు ఇతర నిపుణుల కమిటీలు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. "బ్యారేజీల నిర్మాణ భద్రత, పునరుద్ధరణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. శాస్త్రీయ అధ్యయనాలు, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల ఆధారంగానే ప్రతి పని జరుగుతుంది" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపాదిత డిజైన్లను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుందో, ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయో ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారని చెప్పారు.

ఖరారు చేసిన డిజైన్లను అక్టోబర్ 5న న్యూఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందు ఉంచనున్నట్లు మంత్రి వెల్లడించారు. కమిటీ నిపుణులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సిఫార్సులు చేస్తారని తెలిపారు.

సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పునరుద్ధరణ పనులకు సంబంధించిన సమగ్ర వ్యయ అంచనాలను నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ సిద్ధం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ అనుమతి కోసం అవసరమైన కాంట్రాక్టు విధానాన్ని కూడా ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. డిజైన్లకు అనుమతి లభించిన వెంటనే టెండర్లను పిలిచి, పనులను అప్పగించేలా మొత్తం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు, స్పష్టమైన కాలపరిమితులు ఉండాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, సాంకేతికంగా పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే విధానాలతో మూడు బ్యారేజీలను పునరుద్ధరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.


"పునరుద్ధరణ పనులు పూర్తయి, జాతీయ సాంకేతిక సంస్థల నుంచి అవసరమైన భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకొస్తాం" అని మంత్రి తేల్చిచెప్పారు.

డిజైన్ల పరిశీలన నుంచి టెండర్లు, పనుల అమలు, తుది భద్రతా ధ్రువీకరణ వరకు ప్రతి దశను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్‌ఏ ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, ప్రతి దశను నిపుణుల పరిశీలనకు లోబడి నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమంతో సంబంధం ఉన్న ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో

తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుంది

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ పార్టీ మార్పు అంశంపైనా ఆమె స్పందించారు. ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడాన్ని తప్పుబట్టారు. ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణపైనా కవిత స్పందించారు. క్లరికల్ తప్పిదాల కారణంగా అధికారులు ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. బీజేపీ ప్రోత్సాహంతో కుట్రపూరితంగా ఓట్ల తొలగింపు జరుగుతోందనే చర్చ ప్రజల్లో ఉందని కవిత పేర్కొన్నారు.

ఆదిలాబాద్ రిమ్స్ ఘటన బాధాకరం..

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఆదిలాబాద్ రిమ్స్‌లో చిన్నారుల మరణాలు అత్యంత బాధాకరమని అన్నారు. తెలంగాణలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం సరిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్నారుల మరణాలపై ప్రభుత్వం సమగ్రంగా దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలు సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నిమ్స్, నీలోఫర్ వంటి ఆస్పత్రుల్లో మంత్రులు ఫోన్ చేసినా బెడ్లు దొరకని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. పదకొండు రకాల ఆరోగ్య పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించలేదని కవిత ఆరోపించారు. ఆరోగ్యశ్రీ బకాయిలనూ ఇప్పటికీ విడుదల చేయలేదని మండిపడ్డారు.

పిల్లలు చనిపోతుంటే సింగపూర్ ఎలా చేస్తారు..

ప్రభుత్వ ఆస్పత్రులను మంత్రులు పట్టించుకోవడం లేదని కవిత విమర్శించారు. ప్రభుత్వ హాస్టళ్లు, ఆస్పత్రులను ఆయా జిల్లాల కలెక్టర్లు క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు.

ప్రతి జిల్లాలో తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రభుత్వ వైద్యశాలలను సందర్శిం చి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. ఇంతమంది చిన్నారులు మరణిస్తుంటే తెలంగా ణను డల్లాస్, సింగపూర్ తరహాలో అభివృద్ధి చేస్తామని ఎలా చెబుతారని సీఎం, మంత్రులను ప్రశ్నించారు. మరోవైపు, ఐటీడీఏకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో 70 శాతం వినియోగించలేదని కవిత ఆరోపించారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

- జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాకలం):

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజా గౌడ్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూమి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో చరిత్రలో వీర వనితగా నిలిచారని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. సమాజ హితం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తి, త్యాగాలు, గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తితో పాటు మహిళా శక్తిని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. అలాంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జయరాజ్, కలెక్టరేట్ ఏవో కిషన్, రజక సంఘం నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ

జయంతి వేడుకలు

వెల్గటూర్, సెప్టెంబర్ 26, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ మండలంలో చాకలి ఐలమ్మ 131 జయంతి వేడుకలను రజకులు, నాయకులు శనివారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు మంచికట్ల శేఖర్, ప్రధాన కార్యదర్శి కొదురుపాక అనిల్, కోశాధికారి మల్యాల కుమార్ ల ఆధ్వర్యంలో రజకులు, నాయకులు వెల్గటూర్ బస్టాండ్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం సాగించిన తెలంగాణ వీర నారి అని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అణగారిన ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా ఉద్యమ చరిత్రలో చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ సర్పంచ్ బండమీది కవితగోపి, ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్ల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు ఎలుక రాజు, అల్లే వెంటేష్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చల్లూరి రాంచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, నాయకులు రామడుగు రాజేష్, కోదురుపాక సతీష్, పుట్టపాక రాజయ్య, తిరుపతి, నల్లూరి మల్లేష్, నరేందర్, మారుతి, చంద్రయ్య,శంకరమ్మ, మెండయ్య, శ్రీను, అవునూరి శ్రీకాంత్, గడ్డం నర్సయ్య , కొమురయ్య తదితరులు పాల్గొన్నారు..

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పాలన

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



రాజన్న సిరిసిల్ల(జగిత్యాల), ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా కలం)

దొరల పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు హాజరయ్యారు.ఈసందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యాన్ని బలోపేతం చేస్తూ పేదలు, దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. దొరల పెత్తనానికి, అణచివేతకు చరమగీతం పాడి ప్రజలే కేంద్రంగా పారదర్శకమైన, బాధ్యతాయుతమైన పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన

మెట్ పల్లి:(కోరుట్ల) సెప్టెంబర్ 26(ప్రజా కలం): అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా కోరుట్ల డివిజన్ కేంద్రంలో శనివారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం–2007పై అవగాహన కల్పించారు. అనంతరం తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం–2007కు సంబంధించిన పుస్తకాలు, అవగాహన సూచన బోర్డులను వయోవృద్ధులకు పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్లతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా సీనియర్ సిటిజెన్స్ సంఘం అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పిల్లల నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రులకు,వయోవృద్ధులకు చట్టపరమైన హక్కులు, నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ఈ పుస్తకాలు ఉ



పయోగపడతాయని తెలిపారు.వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం –2007, నిబంధనలు–2011, జీఓ 40 తదితర అంశాలు ఇందులో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అలాగే కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసేందుకు చట్టానికి సంబంధించిన అవగాహన బోర్డులను జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ సంఘం ప్రతినిధులు పోలీస్ అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారామ్, అల్లూరి బాపు రెడ్డి, కోశాధికారి ఎన్.లక్ష్మీనారాయణ, పీసరి అశోక్, సంక్షేమ కార్యాలయ సూపరింటెండెంట్ చంద్రమోహన్, ఎఫ్ఆర్వోలు కొండయ్య, అరుణతో పాటు కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు కళాకారుల మౌన దీక్ష

అధికారులు స్పందించకపోతే ధూంధాం కార్యక్రమం నిర్వహిస్తాం

సంబంధిత కార్యాలయాలను ముట్టడిస్తాం : రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తాం



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజాకలం :- శనివారం ఉదయం పట్టణంలోని చావిడి చౌరస్తాలో అంబేడ్కర్ మహాశయుని విగ్రహానికి పూలవేసి నివాళులర్పించిన కళాకారులు అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు వారు ఏర్పాటు చేసుకున్న దీక్ష శిబిరానికి చేరుకున్న సుమారు 100 మంది కళాకారులు లలిత కళా సమితి సంస్థ స్థలకబ్జాకు జరుగుతున్న ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకోవడంలో మున్సిపల్ అధికారులు మరియు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం, మౌనం వహిస్తున్నారని సమస్య ప్రారంభమై నేటికి నెల రోజులు గడిచిన సంబంధిత అధికారులు స్పందించకుండా మౌనం వహించడం కళా సమాజానికే అవమానకరమని తెలియజేస్తూ ప్రకారుడులు చేతబట్టి, నోటికి బ్లాక్ రిబ్బన్ ధరించి మౌన దీక్ష నిర్వహించారు. మౌన దీక్ష ముగిసిన అనంతరం వక్తలు మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణదారులపై తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని హితవుపలికారు. లేనియెడల పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తాలో భారీ ధూంధాం కార్యక్రమం నిర్వహిస్తామని, అలాగే రిలే నిరాహార దీక్షలు కూడా చేపడతామని కళాకారులు తెలిపారు. ఈ సందర్భంగా లలిత కళా సమితి అధ్యక్షులు గోధూరు మురళి మాట్లాడుతూ అధికారులు స్పందించకుండా మౌనం వహిస్తే తాను ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. భారతీయ యువ మోర్చా రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు దయ్య రఘువీర్ మాట్లాడుతూ సంస్థకు సంఘీభావం ప్రకటించి సంస్థ స్థలాన్ని ఇంచు కూడా పోనిచ్చేది లేదని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే భామ్సేఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. చిరుతల నాటకరంగ కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్ మాట్లాడుతూ సంస్థ స్థలాన్ని కాపాడుకోవటానికి మేము కూడా సంస్థకు అండగా నిలబడి ప్రతి కార్యక్రమంలో భాగంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి డివిజన్ సాధన సమితి అధ్యక్షులు తోకల సత్యనారాయణ, నాంపల్లి గట్టయ్య, దేశీరాజు దేవలింగం, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల ఐక్య వేదిక కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, లలిత కళా సమితి అధ్యక్షులు గోధూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, జాయింట్ సెక్రటరీ మర్రి భాస్కర్, కార్యవర్గ సభ్యులు వర్మ, శేఖర్ మాస్టర్, అనిల్ మాస్టర్, బండి రవి, శేఖర్, దశరథం, కళా శక్తి గోధూరు కళాకారులు సోమ భూమన్న, మెట్ట భూమన్న, నర్సయ్య, రొయ్య నర్సయ్య, ఎర్ర గంగారం, బండి ముత్యాలు, కంచు ఎర్రన్న, బర్మా రమేష్, అనంతం, జగ్గసాగర్ శ్రీనివాస నాట్యమండలి అధ్యక్షులు రఘుపతి, సభ్యులు శ్రీధర్, రాజు, రాజారావు బ్రహ్మయ్య, శ్రీనివాస, భాస్కర్, ముత్యంపేట కళాకారులు విజయులు, నర్సయ్య, విష్ణు, శ్రీధర్, రేగుంట నాట్యమండలి కళాకారులు కళారి రాజన్న, లింగం, నంకు అశోక్, రాజేందర్, కవులు, కళాకారులు కళాభిమానులు తదితరులు పాల్గొని మెటుపల్లి కళా వైభవ వారసత్వ సంపద అయిన లలిత కళాసమితి యొక్క స్థలం మీద ల్యాండ్ గ్రాబింగ్ బకాసురుల ఆక్రమణదారులు, దుర్మార్గులు, దుష్ట రాక్షస రాజకీయ దాడులు, దాష్టీకాలకు వ్యతిరేఖంగా శాంతియుతంగా మున్సిపల్ మొదలగు సంబంధిత అధికారులకు మీరిచ్చిన రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాలు, బాధ్యతలను ఏ దృష్ట, దుర్బుద్ధి నాయకుల ఒత్తిడులకు తాకట్టు పెట్టకుండా తమ అధికారాలను సక్రమంగా వినియోగించి అక్రమ ఆక్రమణ చర్యలను తొలగించి కళా సంస్థను, సంస్థ స్థలాన్ని కాపాడు న్యాయం చేసి మెటుపల్లి పాత తాలూకా ప్రాంత కళా వైభవ గౌరవాన్ని, మెటుపల్లి ఇజ్జత్ ను కాపాడి మెటుపల్లి ప్రముఖుల మరియు మెటుపల్లి పాత తాలూకా ప్రాంత విజ్ఞుల, మేధావుల, పెద్దల, కళాభిమానులు, కళాపోషకుల ఆకాంక్షలను గౌరవించి అధికారులు నిర్లక్ష్యం, మౌనం వదిలిపెట్టి సంస్థకు న్యాయం చేయాలని కోరారు.

హెచ్ఐవీపై అవగాహనతోనే నియంత్రణ

మెట్‌పల్లిలో కళాజాత ద్వారా అవగాహన

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాకలం):-

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం మెట్‌పల్లి బస్టాండ్ ఆవరణలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాజాత బృందం ప్రదర్శనల ద్వారా హెచ్ఐవీ నివారణ, చికిత్స, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్, టీబీ సూపర్‌వైజర్ అంజనేయులు మాట్లాడుతూ హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెచ్ఐవీకి ప్రస్తుతం పూర్తిస్థాయి నివారణ చికిత్స లేకపోయినా, ఏఆర్‌టీ మందులను వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా వైరస్‌ను నియంత్రణలో ఉంచుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చని తెలిపారు.

హెచ్ఐవీ సోకకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఒకరి నూదులు, సిరంజిలను మరొకరు ఉపయోగించకూడదని, సురక్షితమైన రక్తాన్ని మాత్రమే ఎక్కించుకోవాలని సూచించారు. తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవీ సంక్రమించకుండా గర్భధారణ సమయంలోనే పరీక్షలు చేయించుకుని అవసరమైన వైద్య సేవలు పొందాలని చెప్పారు. తెలియని వ్యక్తులతో లైంగిక సంబంధాల విషయంలో రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి దగ్గు వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా టీబీ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెచ్ఐవీకి సంబంధించిన అనుమానాలు, సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1097కు కాల్ చేయవచ్చని,



అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి కూడా అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లిలో ఏఆర్‌టీ కేంద్రాలు, లింక్ ఏఆర్‌టీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ అవగాహనతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్, టీబీ సూపర్‌వైజర్ అంజనేయులు, పద్మపాణి ఎన్జీవో లింక్ వర్కర్ రాణి, వైఆర్‌జీ కేర్ ఎన్జీవో సిబ్బంది రాజు, లక్ష్మణ్, నవ్య, కళాజాత బృందం సభ్యులు గడ్డం రమేష్ పాల్గొన్నారు.

ప్రాచీన క్రీడలకు ప్రోత్సాహం



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజాకలం–వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీఎస్ ఇందిరానగర్ పాఠశాలలో శనివారం పిల్లలు, పెద్దలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రాచీన క్రీడలను గుర్తు చేసుకుని వాటిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడా పోటీల అనంతరం విజేతలైన పిల్లలకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కోట కిరణ్ కుమార్, అధ్యక్షులు కొండూరి రాజేష్, కార్యదర్శి గుండ శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ తాహెర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ప్రశాంతం

- సమిష్టి కృషితో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాకలం)

జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ నెల 14న ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని 3,500కు పైగా గణేష్ మండపాల విగ్రహాలను శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేసినట్లు వెల్లడించారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. 11 రోజులపాటు 24 గంటలు కష్టపడి విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది కృషి వల్లే ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని ఎస్పీ పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్లు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సైతం బాధ్యతగా విధులు నిర్వర్తించి తమ వంతు సహకారం అందించారని, వారిని ఎస్పీ అభినందించారు. జిల్లా ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు అందించిన సహకారంతో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పండుగలను కూడా ఇదే స్ఫూర్తితో శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.

బెల్లంపల్లి లో రజక సంఘం నాయకుల ఆత్మీయ సన్మానం

3వ వార్డ్ కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ ను సన్మానించిన రజక సంఘం నాయకులు



బెల్లంపల్లి టౌన్: సెప్టెంబర్ 26, (ప్రజాకలం) ప్రతినిధి..బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డ్ కౌన్సిలర్ కార్యాలయంలో శనివారం స్నేహపూర్వక వాతావరణం నెలకొంది.రజక సంఘం నాయకులు 3వ వార్డ్ కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సత్కరించారు. అనంతరం సంఘానికి సంబంధించిన పలు అంశాలు,ఎదుర్కొంటున్న సమస్యలు,త్వరలో చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ మాట్లాడుతూ.రజక సంఘానికి తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని,సంఘం అభివృద్ధికి,వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘం చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అనంతరం రజక సంఘం నాయకులను కౌన్సిలర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఎస్ సి 1992-93 బ్యాచ్ జగన్ కుటుంబానికి 30 వేలు అందజేత

-10 వేల ఆర్థిక సహాయం అందించిన రాపోలు శ్రీనివాస్ రావు

ఎండపల్లి, సెప్టెంబర్ 26 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గుల్లకోట గ్రామం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ అప్పుల బాధ తట్టుకోలేక ఇటీవలే ఆత్మహత్య చేసుకున్నారు ఆ కుటుంబానికి ఆయన తో కలిసి విద్యనభ్యసించిన 1992-93 ఎన్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగన్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మిత్ర బృందమంతా అందరూ కలిసి జమ చేసిన రూ. 30,000/– వేల ఆర్థిక సహాయాన్ని జగన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే గుల్లకోట గ్రామానికి చెందిన రాపోలు శ్రీనివాస్ రావు బాంబేలో సివిల్ కాంట్రాక్టర్ జగన్ కుటుంబానికి 10.000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అట్టి కుటుంబాన్ని ఓదా ర్చారు. ఈ కార్యక్రమం లో రాపోలు శ్రీనివాస్ రావు, గుండ గంగయ్య, ఉజ్జల మహేష్, వనం లచ్చయ్య, గొల్లపెల్లి రాజు, జగన్ మిత్ర బృందంలోని సభ్యులు పోలోజు శ్రీనివాస్, గంగాధరి శేఖర్, దాసరి భూమయ్య, తిరుమల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం
ఆదివారం, సెప్టెంబర్ 27, 2026

మలుపులు తిరుగుతున్న
ఈసీ వ్యవహారం

ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియ భారత ఎన్నికల సంఘంలో తీవ్ర కలకలం రేపుతోంది. అర్హులైన ఓటర్ల పేరును జాబితా నుంచి తొలగించడం, అలాగే అధికారిక నిర్ణయాలలో పారదర్శకత లోపించడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 10 నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలు ఈసీ తీసుకున్న పలు నిర్ణయాలపై దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడటంతో ఈ వివాదం మరింత ముదిరింది. సుప్రీంకోర్టు గతంలో పలు కేసుల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు కోర్టు ధిక్కార చర్యల ముప్పు పొంచి ఉంది. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ సందర్భంగా ఎన్నికల సంఘంలో ఇతర కమిషనర్ల అంగీకారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్.. అదే సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్నీ బేఖాతరు చేశారు. తోటి కమిషనర్లు అభ్యంతరాలు చెబుతున్నా. వట్టించుకోకుండా కోర్టు తీర్పుల్ని ఉల్లంఘించిన వ్యవహారంలో సీఈసీ జ్ఞానేష్ పై కోర్టు ధిక్కార చర్యలకు రంగం సిద్ధమవుతోంది సీఈసీ జ్ఞానేష్ కుమార్ గతంలో సుప్రీంకోర్టు వివిధ సందర్భాల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘించడం ద్వారా కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని, ఆయనపై క్రిమినల్ కోర్టు ధిక్కార చర్యల కోసం పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ అటార్నీ జనరల్ వెంకట రమణిని సుప్రీంకోర్టు లాయర్ బ్రజేష్ సింగ్ కోరారు. తాజాగా ఇండియన్ ఎక్స్ ప్రెస్ పరిశోధనాత్మక కథనంలో పేర్కొన్న విధంగా జ్ఞానేష్.. తోటి కమిషనర్ల కంటే ప్రత్యేకంగా భావిస్తూ, ఏకపక్షంగా తీసుకున్న కోర్టు ధిక్కార నిర్ణయాలపై సమీక్ష అవసరమని బ్రజేష్ సింగ్ తెలిపారు.ఓటర్ల తొలగింపును 'అనధికారికమైనది, చట్టవిరుద్ధమైనది' అని కమిషనర్ సంధు లిఖితపూర్వకంగా పేర్కొనడం ఎన్నికల సంఘం అంతర్గత విభేదాలను బట్టబయలు చేసింది మామూలుగా లేదు! ఓటర్ల జాబితా ప్రక్రియ పరిమాణం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. సాఎఖీ మూడో దశలో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 6.15 కోట్ల మంది ఓటర్లు ముసాయిదా జాబితాల నుంచి మాయమయ్యారు. వీరిలో 4.52 కోట్ల మంది గైర్హాజరైనట్లు, 1.11 కోట్ల మంది మరణించినట్లు, 49.58 లక్షల మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు వర్గీకరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య 36.08 కోట్ల నుంచి 29.93 కోట్లకు పడిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల జాబితాతో పోలిస్తే ఇది నికరంగా 15.7 శాతం(దాదాపు 5.57 కోట్లు) తగ్గుదలను సూచిస్తోంది. అయితే తొలగించబడిన ప్రతి ఒక్కరూ అనర్హులు కాదని, అభ్యంతరాలు తెలిపి పేర్లను పునరుద్ధరించుకోవడానికి ఈసీ అవకాశం ఇచ్చినప్పటికీ.. పెద్ద ఎత్తున గైర్హాజరుగా వర్గీకరించబడటం అనుమానాలకు తావిస్తోంది. ఈ వివాదం ఇప్పుడు కేవలం ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్యనే కాకుండా, ఓటర్ల మధ్య కూడా కొనసాగుతోంది. వన్ఇండియా నిర్వహించిన ఓ అభిప్రాయ సేకరణలో సాఎఖీ ప్రక్రియపై స్థానికులు తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఎన్నికల సంఘంపై నమ్మకం కోల్పోయామని కొందరు చెప్పగా.. మరికొందరు ఎన్నికల సంఘంపై తమ విశ్వాసం కొనసాగుతోందని, నకిలీ, వేరే చోటికి మారిన లేదా ఇతరత్రా అనర్హమైన పేర్లను తొలగించడానికి ఈ సవరణ అవసరమని తాము నమ్ముతున్నామని తెలిపారు. ఆటోడ్రైవర్ రాజన్న మాట్లాడుతూ.. పాత జాబితాలో ఉండి ప్రతిసారీ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తమ కుటుంబంలోని నలుగురు పేర్లు కొత్త జాబితాలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ పత్రాలు, ఫోటోలతో ఆఫీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని.. రెక్కాడితే గానీ డొక్కాడని తమలాంటి వారికి ఈ ప్రక్రియ నరకంగా మారిందని వాపోయారు. అలాగే క్యాబ్ డ్రైవర్ నవీర్, మరో వ్యక్తి శంకర్‌లు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నా తమ ఓటు హక్కు రద్దవ్వడంతో ఎన్నికల వ్యవస్థపైనే నమ్మకం పోయిందని ఆందోళన చెందారు అయితే ఈ సాఎఖీ ప్రక్రియను సమర్థించే వారు కూడా లేకపోలేదు. నకిలీ ఓట్లను, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించడానికి ఇటువంటి సవరణలు అవసరమేనని బీజాపూర్?కు చెందిన శివానంద్ అభిప్రాయపడ్డారు. ప్రియ అనే యువతి మాట్లాడుతూ.. ఈ సవరణ అవసరమే అయినప్పటికీ సరైన పద్ధతిలో జరగాలని, బతికి ఉన్న తమ అమ్మమ్మ పేరును తొలగించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో కొనసాగించడం నిర్వహణ లోపానికి నిదర్శనమని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ.. లక్షలాది మంది ఓటు హక్కు కోల్పోవడం రాబోయే ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని.. నిష్పక్షమైన ఓటింగ్ ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం వెంటనే పారదర్శక చర్యలు చేపట్టాలని ఓటర్లు కోరుతున్నారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ దీప్కే డెడ్ లైన్ పెట్టారు. దేశంలో అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీలో మరో విద్యార్థి నిండు ప్రాణం బలైపోయి, విద్యార్థి లోకం నిరసన వ్యక్తం చేస్తోంది. అయితే ఆ విద్యార్థుల ఉద్యమాన్ని అసలు పట్టించుకోని ఈ జెన్ జీ దీప్కే రాజకీయ వివాదంలోకి మాత్రం పరుగెత్తుకు వచ్చేస్తున్నారు. విద్యాసంస్థల్లో ఒత్తిడి, యువత ఆత్మహత్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని మేధావులు, విద్యార్థి సంఘాలు గళమెత్తుతుంటే.. కాక్రోచ్ జనతా పార్టీ మాత్రం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పై ఆరోపణలు చేస్తున్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అది దేశద్రోహి అని.. జ్ఞానేష్ కుమార్ భారత ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారు అంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనను వినిపిస్తూ మీడియా ముందుకు వచ్చారు. వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియను కాపాడాలంటే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, రాబోయే 48 గంటల్లోగా తప్పుకోకపోతే దేశవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసనలకు దిగుతామని దీప్కే అల్టిమేటం జారీ చేశారు అయితే ఇప్పుడు మళ్లీ.. ఓ కేంద్ర మంత్రిని రాజీనామా చేయించినట్లుగా సీఈసీని రాజీనామా చేయిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పాల్గొన్న జిల్లా ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్



నిర్మల్ సెప్టెంబర్ 26
(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర, ఆమె పోరాట స్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. నాటి కాలంలో రజాకారులు, దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని పేర్కొన్నారు. వెట్టి చాకిరీ నిర్మూలనతో పాటు అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐలమ్మ వంటి వీర వనితల చరిత్రను నేటి తరం తెలుసుకోవడంతో పాటు, వారి స్ఫూర్తిని సమాజంలో మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా వలువురు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట గాథ, ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, ఈ డి ఎస్సి కార్పొరేషన్ శంకర్, కార్మిక శాఖ అధికారి రాజలింగు, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, రాష్ట్ర మానవ హక్కుల సంఘం వైస్ ప్రెసిడెంట్ అర్చన, కుల సంఘాల నాయకులు సుంకెట పోశెట్టి, గజ్జారాం, గంగాధర్, మస్కాపురం పోశెట్టి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



గొల్లపల్లి, సెప్టెంబర్ 26 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన ధైర్యసాహసాలు, పేదలు,బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు,సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

నాగపల్లి లక్ష్మీనారసింహ స్వామి ఆలయ "గిరి" ప్రదక్షణ

వెల్గటూర్, సెప్టెంబర్ 26, ప్రజాకలం, ప్రతినిధి : జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని కిషన్ రావుపేట గ్రామ శివారులో గల శ్రీ నాగపెల్లి లక్ష్మీనారసింహస్వామి ఆలయ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు శనివారం ఘనంగా నిర్వహించారు.అంతకుముందు స్వామి వారి చిత్ర పటానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, పూలతో అందంగా అలంకరించిన సేవ పై ఉంచారు. అనంతరం స్వామివారి నామస్మరణతో గిరి చుట్టు ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు



చెందిన కన్నయ్యగారి .రాంచందర్ శిరీష అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాపురాజు, కోటిలింగాల ఆలయ కమిటి చైర్మన్ పూదరి రమేష్, నాయకులు రాంచందర్, గజేందర్ రావు, ఎట్టం నర్సయ్య, కమిటీ సభ్యులు మల్లారెడ్డి, శ్రీనివాస్, మహేష్, కోశాధికారి సాగర్,,ఉప అధ్యక్షుడు దిలీప్, సాగర్, లెక్కల శ్రీనివాస్, రాజు పండు రాజు తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల పర్యాటక వైభవం

మొదటి పేజీ తరువాయి...

చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యం, గోదావరి నదీ సంస్కృతి, గ్రామీణ జీవన విధానం కలగలిసిన ప్రాంతంగా జగిత్యాల జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. కొండలు, నదులు, దేవాలయాలు, కోటలు,పురాతనకట్టడాలు, పచ్చని పంటపొలాలు,గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఆకట్టుకునే విశేష సంపదగా నిలుస్తున్నాయి.

కొండగట్టు – జగిత్యాల పర్యాటకానికి మణిహారం

మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిసరాల్లోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి క్షేత్రం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా నిలుస్తోంది. కొండల మధ్య ప్రకృతి ఒడిలో వెలసిన ఈ క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.కొండగట్టు ప్రత్యేకత కేవలం ఆలయానికే పరిమితం కాదు. ఆలయ పరిసరాల్లోని కొండలు, పచ్చని చెట్లు, వర్షాకాలంలో కనిపించే ప్రకృతి సోయగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలను ఆస్వాదించగలిగే ప్రాంతంగా కొండగట్టు ప్రత్యేక గుర్తింపు పొందింది. పర్యాటకుల రాక పెరుగుతున్న నేపథ్యంలో కొండగట్టు పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ నియంత్రణ, వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ధర్మపురి – గోదావరి తీరాన ఆధ్యాత్మిక వైభవం

గోదావరి నది తీరంలో వెలసిన ధర్మపురి జగిత్యాల జిల్లాలో మరో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయ దర్శనంతో పాటు గోదావరి నదీ తీరంలోని ప్రకృతి అందాలు సందర్శకులను ఆకట్టుకుంటాయి. నదీ తీర ప్రాంతం భక్తులకు, పర్యాటకులకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుంది. ఆధ్యాత్మికత, నదీ సంస్కృతి, ప్రకృతి సౌందర్యం కలిసిన ప్రాంతంగా ధర్మపురి ప్రత్యేకతను సంతరించుకుంది. గోదావరి నది జిల్లాలోని పలు ప్రాంతాలకు సహజసిద్ధమైన అందాన్ని అందిస్తోంది. నదితో ముడిపడిన స్థానిక సంస్కృతి, పండుగలు, సంప్రదాయాలు కూడా పర్యాటకులకు ఆసక్తిని కలిగిస్తాయి.

జగిత్యాల కోట – చరిత్రకు సజీవ సాక్ష్యం

జగిత్యాల పట్టణంలోని చారిత్రక కోట జిల్లాకు గర్వకారణమైన వారసత్వ కట్టడాల్లో ఒకటి. నక్షత్రాకార నిర్మాణ శైలి, కోట చుట్టూ ఉన్న చారిత్రక నేపథ్యం పర్యాటకులను ఆకర్షించే అంశాలు. చారిత్రక కట్టడాలు కేవలం రాళ్లు, గోడలు మాత్రమే కావు. అవి గత తరాల జీవన విధానం, నిర్మాణ నైపుణ్యం, పాలనా చరిత్రకు సజీవ సాక్ష్యాలు. అందువల్ల జగిత్యాల కోట వంటి వారసత్వ కట్టడాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.
కొండగట్టు, ధర్మపురి, జగిత్యాల కోటలను అనుసంధానిస్తూ సమగ్ర పర్యాటక మార్గాలను అభివృద్ధి చేస్తే జిల్లాలో పర్యాటక అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

కోటిలింగాల – శాతవాహన చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం

జగిత్యాల జిల్లా చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే అత్యంత ముఖ్యమైన ప్రాంతాల్లో కోటిలింగాల ఒకటి. గోదావరి, పెద్దవాగు సంగమ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతానికి ప్రాచీన చరిత్రలో విశిష్ట స్థానం ఉంది. ధర్మపురికి సుమారు 19 కిలోమీటర్లు, కరీంనగర్ కు సుమారు 55 కిలోమీటర్లు, హైదరాబాద్ కు సుమారు 218 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటిలింగాల ప్రస్తుతం గ్రామీణ వాతావరణంలో ఉన్నప్పటికీ, గతంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన చారిత్రక ప్రాంతంగా వెలుగొందింది.శాతవాహనుల కాలానికి సంబంధించిన నాణేలు, పురావస్తు అవశేషాలు ఈ ప్రాంత ప్రాచీనతను చాటుతున్నాయి. శాతవాహనుల తొలి రాజధానిగా కోటిలింగాల కు చారిత్రక ప్రాధాన్యం ఉంది. పురావస్తు తవ్వకాలలో లభించిన నాణేలు, మట్టి పాత్రలు, ఇతర అవశేషాలు అప్పటి నాగరికత, వాణిజ్య కార్యకలాపాలపై విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి.
గోదావరి తీరంలో ఉన్న కోటిలింగాల చారిత్రక ప్రాధాన్యం తో పాటు ప్రకృతి సౌందర్యానికి కూడా నిలయంగా ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసరాలు, గోదావరి బ్యాక్‌వాటర్ ప్రాంతం పర్యాటక అభివృద్ధికి అవకాశాలను కల్పిస్తున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోటింగ్ వంటి సదుపాయాలు కూడా పర్యాటక ఆకర్షణను పెంచుతున్నాయి.
కోటిలింగాల ను చరిత్ర, పురావస్తు, ఆధ్యాత్మికత, ప్రకృతి పర్యాటకాల ను కలిపిన ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంది.

వాల్గొండ – గోదావరి తీరాన త్రికూటాలయ వైభవం

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలం లోని వాల్గొండ గోదావరి నదీ తీరాన ఉన్న మరో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశం. గోదావరి ఒడ్డున కొండ ప్రాంతం వైపు వాలుగా ఉన్న భౌగోళిక స్వరూపం కారణంగా ఈ ప్రాంతానికి వాల్గొండ అనే పేరు ఏర్పడినట్లు స్థానిక చరిత్రలో పేర్కొంటారు.గోదావరి తీరంలోని గుట్టపై ఉన్న త్రికూటాలయం ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణ. చాళుక్యుల కళా రీతులను ప్రతిబింబించే నిర్మాణ శైలి ఈ ఆలయానికి చారిత్రక ప్రాధాన్యాన్ని కల్పిస్తోంది.
రాయికల్ ప్రాంతంలోని త్రికూటాలయ నిర్మాణ శైలిని పోలిన శిల్పకళా లక్షణాలు ఇక్కడ కనిపిస్తాయి. వాల్గొండ చుట్టూ పచ్చని పంట పొలాలు, గుట్టలు, గోదావరి నదీ ప్రవాహం, ప్రకృతి సిద్ధమైన అందాలు పర్యాటకులను ఆకర్షిస్తాయి.
పక్షుల సందడి, పంట పొలాల మధ్య గ్రామీణ వాతావరణం ఈ ప్రాంతానికి మరింత రమణీయతను అందిస్తున్నాయి.ప్రకృతి అందాలతో పాటు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న వాల్గొండ ను పర్యాటక పటంలో మరింతగా పరిచయం చేయాల్సిన అవసరం ఉంది.

రాయికల్, మెట్‌పల్లి ప్రాంతాలు – గ్రామీణ పర్యాటకానికి అవకాశాలు

జిల్లాలోని రాయికల్, మెట్‌పల్లి ప్రాంతాలు గ్రామీణ జీవన విధానం, వ్యవసాయ సంస్కృతి, స్థానిక ఆహార సంప్రదాయాలు, జానపద కళలను పరిచయం చేసే అవకాశాలను కలిగి ఉన్నాయి.
గ్రామీణ పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా స్థానిక ప్రజలకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడవచ్చు. స్థానికంగా తయారయ్యే ఆహార పదార్థాలు, హస్తకళలు, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ లభించవచ్చు. స్థానిక యువతకు టూరిస్ట్ గైడ్లు, హోమ్‌స్టేలు, రవాణా, ఆతిథ్య రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు.

గోదావరి – జగిత్యాల పర్యాటకానికి సహజ వరం

గోదావరి నది జగిత్యాల జిల్లాకు ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరం. గోదావరి తీర ప్రాంతాల్లోని పచ్చని పొలాలు, గుట్టలు, నదీ ప్రవాహం, గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఆకట్టుకునే సహజ వనరులు.
కోటిలింగాల, వాల్గొండ, ధర్మపురి తదితర గోదావరి పరివాహక ప్రాంతాలను అనుసంధానం చేస్తూ పర్యావరణహిత పర్యాటక మార్గాలను అభివృద్ధి చేయవచ్చు. అయితే నదీ పర్యాటక అభివృద్ధి పేరుతో గోదావరి నదిని, నదీ పరిసరాలను కలుషితం చేయకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతే ప్రధాన బాధ్యత

పర్యాటక ప్రాంతాల అందాన్ని కాపాడటంలో పరిశుభ్రత కీలకం. కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల, వాల్గొండ తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోకుండా చర్యలు తీసుకోవాలి. ప్రతి పర్యాటకుడు చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోని చెత్త కుండీల్లోనే వేయాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించాలి. పునర్వినియోగ సీసాలు, సంచులను వినియోగించాలి. గోదావరి నదిలో చెత్త, ప్లాస్టిక్, పూజా సామగ్రిని పడవేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.

స్థానికులకు ప్రయోజనం కలిగేలా పర్యాటక అభివృద్ధి

పర్యాటకం అభివృద్ధి చెందితే దాని ప్రయోజనం స్థానిక ప్రజలకు చేరాలి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలి. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ లభించాలి. స్థానిక కళాకారులు, హస్తకళాకారులను ప్రోత్సహించాలి. స్థానిక ఆహార పదార్థాలు, జానపద కళలు, గ్రామీణ జీవన విధానాన్ని పర్యాటకులకు పరిచయం చేయడం ద్వారా జగిత్యాల ప్రత్యేకతను మరింతగా చాటవచ్చు.
విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించాలి
పర్యాటక ప్రాంతాల పరిరక్షణపై విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాలి. స్థానిక చరిత్ర, వారసత్వ కట్టడాలు, ప్రకృతి వనరుల ప్రాధాన్యాన్ని వారికి వివరించాలి.
కొండగట్టు, ధర్మపురి ఆలయాల చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, సాంస్కృతిక ప్రాధాన్యం. జగిత్యాల కోట ప్రత్యేకత, కోటిలింగాల శాతవాహన చరిత్ర, వాల్గొండ త్రికూటాలయ విశిష్టతలను విద్యార్థులకు పరిచయం చేయాలి. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత, మొక్కల సంరక్షణ కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేయాలి.

అభివృద్ధి పేరుతో ప్రకృతికి నష్టం చేయొద్దు

పర్యాటక రంగం అభివృద్ధి చెందాల్సిందే. అయితే అభివృద్ధి పేరుతో ప్రకృతిని దెబ్బతీయకూడదు. పర్యాటక ప్రాంతాలను అనవసరమైన కాంక్రీట్ నిర్మాణాలతో నింపకుండా, స్థానిక పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. కొండలు, నదులు, చెట్లు, పక్షులు, వన్యప్రాణులు, చారిత్రక కట్టడాలు పర్యాటకానికి మూలసంపద. వాటిని సంరక్షిస్తూ అభివృద్ధి చేయడమే సుస్థిర పర్యాటకానికి నిజమైన అర్థం.

జగిత్యాల పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటుదాం

కొండగట్టు ఆధ్యాత్మికత కు ప్రతీకగా నిలిస్తే. ధర్మపురి గోదావరి తీర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. జగిత్యాల కోట చారిత్రక వారసత్వానికి గుర్తుగా నిలుస్తోంది. కోటిలింగాల శాతవాహనుల ప్రాచీన చరిత్రను గుర్తుచేస్తోంది. వాల్గొండ చాళుక్యుల కాలపు త్రికూటాలయ నిర్మాణ కళకు, గోదావరి తీర ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా నిలుస్తోంది.
ఈ వైవిధ్యాన్ని సమర్థంగా ప్రచారం చేస్తూ, పర్యాటక ప్రాంతాలను పరస్పరం అనుసంధానం చేస్తే జగిత్యాల జిల్లాలో పర్యాటక రంగానికి మరింత విస్తృత అవకాశాలు ఏర్పడతాయి. అదే సమయంలో స్థానికులకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరగడంతో జిల్లా ఆర్థికాభివృద్ధికి కూడా పర్యాటకం దోహదపడుతుంది.

బాధ్యతాయుత పర్యాటకమే భవిష్యత్ మార్గం

పర్యాటకం మన ఆనందం కోసం మాత్రమే కాదు. మన చరిత్రను తెలుసుకోవడానికి, సంస్కృతిని అర్థం చేసుకోవడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి ఒక గొప్ప అవకాశం. కొండగట్టుకు వెళ్తే కొండల పరిశుభ్రతను కాపాడాలి.
ధర్మపురికి వెళ్తే గోదావరిని కలుషితం చేయకూడదు.
జగిత్యాల కోటను సందర్శిస్తే చారిత్రక కట్టడాన్ని గౌరవించాలి.
కోటిలింగాల కు వెళ్తే పురావస్తు అవశేషాలను సంరక్షించాలి. వాల్గొండ ను సందర్శిస్తే ఆలయ వైభవంతో పాటు ప్రకృతి సౌందర్యాన్ని కాపాడాలి.గ్రామీణ ప్రాంతాలను సందర్శిస్తే స్థానిక ప్రజల జీవన విధానాన్ని గౌరవించాలి. ప్రకృతిని ఆస్వాదిద్దాం. కానీ ప్రకృతిని నాశనం చేయకూడదు.చరిత్రను తెలుసుకుందాం. కానీ చారిత్రక కట్టడాలను దెబ్బతీయకూడదు.
స్థానిక సంస్కృతిని తెలుసుకుందాం. కానీ స్థానికుల మనోభావాలను గౌరవించాలి. జగిత్యాల పర్యాటక సంపదను ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంత ఉందో, దానిని భావితరాల కోసం సంరక్షించాల్సిన బాధ్యత కూడా అంతే ఉంది.

పర్యాటకం స్థానికులకు ఉపాధి ఇవ్వాలి.

పర్యాటకం ప్రకృతిని రక్షించాలి. పర్యాటకం చరిత్రను కాపాడాలి. పర్యాటకం భావితరాలకు సంపదను అందించాలి. ప్రకృతిని కాపాడుతూ పర్యావరణ సమతుల్యతను పరిరక్షిస్తూ. భావి తరాలకు మన జగిత్యాల సహజ, చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని అందించడం మనందరి బాధ్యత. జగిత్యాల జిల్లా పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటుతూ, ప్రకృతితో మమేకమైన బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రోత్సహిద్దాం.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం



గొల్లపల్లి, సెప్టెంబర్ 26 ప్రజా కలం ప్రతినిధి : గొల్లపల్లి మండలంలోని వెంగళపూర్,నందిపల్లె గ్రామాల్లో పోషణ మాసం సందర్భంగా సీడీపీఓ వీరలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పోషణ మాసం,ఈసీసీఈ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులకు పోషకాహారం, బాలల ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన చేయడంతో పాటు వారి శారీరక, మానసిక, భాషా , సామాజిక అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను తల్లులకు వివరించారు. గర్భిణులకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన శిశువులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారుల తొలి దశ ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు సరోజన, రజిత, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో చాలీసా పారాయణం



గొల్లపల్లి, సెప్టెంబర్ 26: ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో మండల విశ్వహిందూ పరిషత్, గోరక్షక్ ప్రఖండ ఆధ్వర్యంలో ప్రతి శనివారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులు సామూహికంగా హనుమాన్ చాలీసాను పారాయణం చేశారు.హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, మండల గోరక్షక్ ప్రఖండ జంగిలి సత్యం,సాతల్ల లక్ష్మణ్, పెంచాల స్వామి,వెంకట స్వామి, రాజు,స్వామి, రాజుబాబు,రాజన్న, శివ,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలసాహిత్య గ్రంథాలయం ప్రారంభం



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 26(ప్రజా కలం ప్రతినిధి)ఇబ్రహీంపట్నం పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయం బాలసాహిత్యానికి అనుగుణంగా నూతనశోభతో ఘనంగా ప్రారంభించబడింది. తెలుగు ఉపాధ్యాయు రాలు కటుకం కవిత ఆధ్వర్యంలో గ్రంథాలయంలో 100 మంది తెలంగాణ ప్రముఖ కవుల చిత్రపటాలు, జీవిత విశేషాలు, తెలుగు వ్యాకరణ సూత్రాలు, 100 నీతి పద్యాలు, 100 నీతికథల బొమ్మల కార్డులు, 1000 పదాలు–అర్థాలు, రామాయణ, మహాభారత కథలు చిత్రాలతో సహా ఆకర్షణీయంగా అమర్చారు. ఈ గ్రంథాలయాన్ని ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు చేస్తున్న ఈ వినూత్న ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మ్యాకల రాజన్న మాట్లాడుతూ ఇలాంటి గ్రంథాలయం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, మాతృభాషపై మమకారం పెరుగుతుందని, ఈ విధంగా ఆసక్తికరంగా తీర్చిదిద్దిన కవిత అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సమావేశానికి విచ్చేసిన మల్లాపూర్, మెటుపల్లి,ఇబ్రహీంపట్నం మండలాల తెలుగు భాషోపాధ్యాయులు కవిత కృషి ఆదర్శప్రాయమని అభినందనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, గ్రామప్రముఖులు పాల్గొన్నారు.

ఎల్వి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



తానూర్, సెప్టెంబర్ 26 (ప్రజా కలం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు 25 ఏళ్లు పూర్తి కావడం, అలాగే ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని తానూర్ మండలంలోని ఎల్వి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు,

?బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ హజారే,బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి, ఉపాధ్యాయులు భూమన్న యాదవ్, మాధవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువులు, గొర్రెలు, మేకలకు బీమా కల్పించడం హర్షణీయం

- గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్



ధర్మారం, సెప్టెంబర్ 26 : (ప్రజా కలం ప్రతినిధి) పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులను ప్రోత్సహించేందుకు తొలిసారిగా పశుసంపదకు బీమా సౌకర్యం కల్పించా లని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించడం హర్షణీయమని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏఐసి) ద్వారా ఈ బీమా పథకాన్ని అమలు చేయడం వల్ల గొర్రెలు, మేకలు, పాడి పశువుల పెంపకందారులకు ఎంతో ప్రయోజనం కలుగు తుందని ఆయన తెలిపారు. పశుపోషకులు ఈ బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. మొత్తం బీమా ప్రీమియంలో 85 శాతం సంస్థ భరించగా, 15 శాతం లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుందని జంగ మహేందర్ యాదవ్ పేర్కొన్నారు. గొర్రెలు, మేకలు విషపూరితమైన ఆహారం తిని మరణించడం, వివిధ రోగాల బారిన పడి మృతి చెందడం వంటి అనేక కారణాలతో పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల దృష్టికి పలుమార్లు ఈ సమస్యను తీసుకెళ్లినా తగిన పరిష్కారం లభించ లేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొర్రెలు, మేకలు, పాడి పశువుల పెంపకందారులు ఎదు ర్కొంటున్న సమస్యలను గుర్తించి బీమా సౌకర్యాన్ని కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల పశు పోషకులకు ఆర్థిక భరోసా లభించడం తో పాటు, గొర్రెలు, మేకలు, పాడి పశువుల పెంపకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంటుందని జంగ మహేందర్ యాదవ్ అన్నారు. ఈ బీమా సౌకర్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గొర్రెల మేకల అభివృద్ధి సమాఖ్య ఎండీ సుబ్బరాయుడు గారికి గొర్రెలు, మేకల పెంపకం దారుల తరఫున జంగ మహేందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల్లో పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించాలి

- ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి పోటీలు



నిర్మల్ సెప్టెంబర్ 26 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026ను పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలోని యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు శనివారం నిర్వహించారు. “డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం” అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యాటక రంగంలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగంతో చోటుచేసుకుంటున్న మార్పులు, నూతన అవకాశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వారిలో సృజనాత్మకతను వెలికితీయడం పోటీల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, జిల్లా టూరిజం నోడల్ అధికారి శ్రీకాంత్ రెడ్డి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు పర్యాటకం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతపై ఆసక్తి పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. భవిష్యత్తులో పర్యాటక రంగ అభివృద్ధిలో యువత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యువ టూరిజం క్లబ్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ భూ భారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- రీ సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ సెప్టెంబర్ 26 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పెండింగ్ భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రీ సర్వే ప్రక్రియ నిర్వహణ అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల వారిగా పెండింగ్లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూభారతి దరఖాస్తులన్నీ పరిష్కరించాలన్నారు. అవసరమైన దరఖాస్తులను తమ స్థాయి నుంచి పై స్థాయికి పంపాలని సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారం పారదర్శకంగా ఉండాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారంలో అవసరమైతే క్షేత్రస్థాయిలో అటవీ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా సర్వేలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్, ఆర్డిఓ తహసిల్దార్లందరూ రీ సర్వే ప్రక్రియను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలన్నారు. రోజూవారీగా తమ వరిధిలోని రీ సర్వే వివరాలను సమీక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, అటవీ, రెవెన్యూ అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పోలీస్ సిబ్బంది ఎంపిక

- క్రీడలు శారీరక మానసిక దృఢత్వం - ఎంపికైన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందజేసిన ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 26 (ప్రజాకలం):

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలకు నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ శాఖ నుంచి ఎంపికైన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన క్రీడాకారులను ఎస్పీ అభినందించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. క్లస్టర్–సి విభాగంలో బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్ తదితర పోటీల్లో జిల్లా పోలీస్ శాఖకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యంగా, ఉత్సాహంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించి నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, ఎంపికైన క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపి పార్టీ ఆధ్వర్యం లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ధర్మారం, సెప్టెంబర్ 26 : (ప్రజా కలం ప్రతినిధి) చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల లేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా బీజేపి నాయకులు దేవి రాజలింగు, మాట్లా డుతూ తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం చేసి రజాకర్ల పైన తెలంగాణ ప్రజలు ఇబ్బంది కలగకుండా అప్పటి ప్రభుత్వం పై వ్యతిరేకత తీసుకువచ్చి పోరాటం చేసి తెలంగాణ ప్రజలకు అను కూలంగా ప్రజల కొరకు కొట్లాడి ముందుకు సాగిన చాకలి ఐలమ్మ పోరాటమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో బీజేపి అప్పుడు ఉన్న మన వీర వనిత సుష్మ స్వరాజ్ తెలంగాణ ఏర్పడ డానికి బీజేపి తరఫున తెలంగాణ ప్రజలకు సపోర్ట్ చేశారు పార్లమెంటు లో ఇప్పుడు రాబోయే జనరల్ ఎలక్షన్ల లో తెలంగాణ రాష్ట్రం బీజేపీ కైవసం చేసుకోబోతుందని మోడీ నాయకత్వం లో తెలంగాణ లో బీజేపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన కొనియాడారూ. ఈ కార్యక్రమం లో బీజేపి నాయకులు వన్నెల బాల్ రెడ్డి, కుంటా రాజిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, గుండేటి శ్రీనివాస్, సుధాకర్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో మెట్‌పల్లి సీడీపీఓ

రూ.63 వేల లంచం పుచ్చుకుంటూ రెడ్ హ్యాండెడ్ పట్టుబడిన సీడీపీఓ

కార్యాలయంలో కొనసాగుతున్న ఏసీబీ అధికారుల దర్యాప్తు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజా కలం): జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సీడీపీఓ దరోజు పద్మ రూ.63 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ కరీంనగర్ యూనిట్‌కు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మెట్‌పల్లి అర్బన్ సెక్టార్ పరిధిలోని 21 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసే సమయంలో ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయకుండా అనుకూలంగా వ్యవహరించేం దుకు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రం నుంచి నెలకు రూ.1,000 చొప్పున, మూడు నెలలకు రూ.3,000 చొప్పున 21 కేంద్రాలకు కలిపి రూ.63,000 డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.ట్రాప్‌లో భాగంగా ఫిర్యాదుదారుడి నుంచి రూ.63,000 లంచం మొత్తాన్ని అధికారిణి నేరుగా స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితురాలిని అరెస్టు చేసి కరీంనగర్‌లోని ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు జ్యుడిషియల్ రిమాండ్ కోసం హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు ఏసీబీ వెల్లడించింది.

లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు... ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. ఏసీబీ వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ పేర్కొంది.

కుల, మత, రాజకీయాలకు అతీతంగా

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

- మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పిలుపు



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 25 ప్రజాకలం (ప్రతినిధి): మహాత్మ జ్యోతిరావు పూలే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ పుట్టపాగ మహేంద్రనాథ్ విగ్రహాలను అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించేందుకు సన్నాహక సమావేశం నిర్వహించారు. వెన్నచర్లలోని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ స్వగృహంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ పూలే, పుట్టపాగ మహేంద్రనాథ్ వంటి మహనీయుల సేవలను స్మరించుకునేలా నిర్వహిస్తున్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ డాక్టర్ గోరేటి వెంకన్న, ఉస్మానియా యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం తదితర మేధావులు హాజరై సందేశాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూర్య ప్రతాప్ గౌడ్ కోరారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నోజు సత్యం, సర్పంచ్‌లు మొట్టే కుర్మయ్య, ఆది ధర్మేందర్, చెంది వెంకటస్వామి, బాలు నాయక్, కృష్ణ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపూరి విష్ణు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రావు, ఉపసర్పంచ్‌లు బై రాముడు, కొత్త రవీందర్‌రెడ్డి, గువ్వల కుర్మయ్య, మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ దేవరపాగ రవికుమార్, మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి

ఓదెల ఆలయ అభివృద్ధికి 10 కోట్లు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,సెప్టెంబర్ 26:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)


గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ బి శ్రీరాములుతో కలిసి శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం,ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి పనులు,భూసేకరణ, తాగునీరు,పారిశుధ్యం,విద్యుత్,పార్కింగ్, తదితర అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం ప్రధానంగా రోడ్ల అభివృద్ధి,ఘాట్ల నిర్మాణం,దేవాదాయ ఆలయాల అభివృద్ధి పనులతో పాటు భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పుష్కరాల కోసం ఆర్అండ్బీ శాఖ ఆధ్వర్యంలో రోడ్ల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని పనులను సూచించారు.మంథని ఆలయాల సమూహ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గౌతమేశ్వర, సురబాండేశ్వర,ఓంకారేశ్వర,త్రిబంధేశ్వర,మహాలక్ష్మి అభివృద్ధి పనులు కాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు కోసం ప్రభుత్వం 10 కోట్లు మంజూరు చేసిందని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చేపట్టాలని, రహదారులు,తాగునీటి పైప్లైన్లు,డ్రైనేజీలు దెబ్బతిన్నట్లయితే వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. అవసరమైన విద్యుత్ లైన్లు,విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు.గోదావరి పుష్కరాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో తలనీలాలు సమర్పించే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని,అన్నదాన మండపాల ఏర్పాట్లను కూడా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.రోడ్ల అభివృద్ధి,ఆలయాల అభివృద్ధి,ఘాట్ల నిర్మాణం తదితర పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపినందున వాటిపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియకు సంబంధించి పనులను స్థానిక రైతులతో



అధికారులు,ప్రజాప్రతినిధులు స్నేహపూర్వకంగా చర్చించి వారి సహకారంతో అవసరమైన భూమిని త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పార్కింగ్ కోసం అవసరమైన భూమిని రైతుల నుంచి తాత్కాలికంగా లీజుకు తీసుకోవాలని,సంబంధిత రైతులకు ఒక సీజన్ కౌలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమిని వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో మంథని లో ఘాట్ల నిర్మాణానికి అవసరమైన భూమి ఇప్పటికే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినందున స్థానిక రైతులతో చర్చించి భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.భూమికి సంబంధించిన చెల్లింపులు కూడా త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అవసరమైన డిజైన్ మార్పులకు సంబంధించిన ఆమోదాల కోసం సంబంధిత శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అనుమతులను త్వరగా పొందాలని,ఓదెల ఆలయ అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని,పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని ఆర్డిఓ సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఇరిగేషన్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు,హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు శ్రీపాద ఈశ్వర్,ఆర్ అండ్ బి అధికారులు,సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పనులు వేగంగా పూర్తి చేయాలి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజాకలం):

గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని టైర్–1, 2, 3లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతిపాదనలు,పరిపాలనా ప్రక్రియలకే పరిమితం కాకుండా పనులను వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సూచించారు. శనివారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి సంబంధిత జిల్లా కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజ రామయ్య మాట్లాడుతూ ఆమోదం పొందిన భూసేకరణ ప్రతిపాదనలను వెంటనే అమలు చేయాలని, అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. టెండర్లు పూర్తయ్యేలోగా అవసరమైన కార్మికులు, నిర్మాణ సామగ్రిని సమీకరించుకోవాలని సూచించారు.కాంట్రాక్టర్లు టెండర్లకు స్పందించేలా చర్యలు చేపట్టడంతో పాటు ఇంజనీరింగ్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. పనులకు సంబంధించిన పరిపాలనా, సాంకేతిక అనుమతులను వేగంగా పూర్తి చేయాలని, అవసరమైతే స్థానిక ప్రజాప్రతినిధులు, మంత్రులతో సమన్వయం చేసుకొని ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ టైర్–1, 2, 3లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల టెండర్లను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. టెండర్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ధర్మపురిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా, కోటిలింగాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా ఈ నెల 24న శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజా గౌడ్, ఆర్డీఓ మధుసూదన్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


అడ్వకేట్ అప్పారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నివాళులు - మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

మరిపెడ ప్రతినిధి ప్రజాకలం న్యూస్ సెప్టెంబర్ 26

మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, అడ్వకేట్ ఒంటికొమ్ము అప్పారెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఒంటికొమ్ము వెంకటరెడ్డి మాతృమూర్తి ఒంటికొమ్ము సుశీలమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి కన్నుమూశారు. ఆమె మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శనివారం స్వగ్రామమైన అబ్బాయిపాలెంలో అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, సుశీలమ్మ పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారులు అడ్వకేట్ ఒంటికొమ్ము అప్పారెడ్డి, ఒంటికొమ్ము వెంకటరెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుశీలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.సుశీలమ్మ జీవితం నిరాడంబరత, కుటుంబ విలువలు, సేవాభావానికి నిదర్శనమని పలువురు నాయకులు కొనియాడారు. గ్రామ ప్రజలతో ఆప్యాయంగా మెలుగుతూ, కుటుంబానికి అండగా నిలిచిన ఆమె మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. అంత్యక్రియలు, పరామర్శ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుతరావు, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, తో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రామ్ లాల్, గ్రామ పెద్దలు ఒంటికొమ్ము రామచం ద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తల్లాడ వెంకట రామారావు,సత్యనారాయణరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే





అబ్బాయిపాలెం గ్రామానికి చేరుకున్న పలువురు రాజకీయ, సామాజిక,ప్రజా సంఘాల నాయకులు ఒంటికొమ్ము అప్పారెడ్డి, వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.సుశీలమ్మ మృతికి సంతాపం తెలుపుతూ,ఆమెస్మృతులు చిరస్థాయిగా నిలిచిపోతాయని నివాళులర్పించారు.

వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం

నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

- భూమి భుక్తి వెట్టి చాకిరీ విముక్తి కోసం చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటం చారిత్రాత్మకం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 25 ప్రజా కలం (ప్రతినిధి): నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్దకొత్తపల్లి ఐలమ్మ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీనివాసులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథులు, ఐలమ్మ విగ్రహ కమిటీ సభ్యులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రజాకారులు దేశ్‌ముఖ్ దొరల దాష్టీకాలను ఎదిరించి నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం ఆమె సాగించిన పోరాటం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి చిట్యాల ఐలమ్మ పోరాటం స్ఫూర్తినిచ్చిందన్నారు. ఐలమ్మ తెగువ, పోరాట పటిమను నేటి తరాలు ఆదర్శంగా



తీసుకోవాలని, ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అన్యాయాన్ని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మహిళా చైతన్యానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు కమిటీ సభ్యులు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులను ఐలమ్మ విగ్రహ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ చైర్మన్ లింగస్వామి, అలీ అక్బర్, ఇంద్రకంటి పెద్ద బాలస్వామి, సాయిలు, శ్రీనివాసులు, ఆంజనేయులు, ఉమాశంకర్, అలివేలు, రాధ, మణెమ్మ, మశమ్మ, ఇంద్రకంటి చిన్న బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ జయంతికి ఘన నివాళి

పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరావు



తల్లాడ, సెప్టెంబర్ 26 ప్రజా కలం న్యూస్

తల్లాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరావు మాట్లాడుతూ పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోయిందన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ రాజు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మ రెడ్డి, వీడీసీ చైర్మన్ రామక్రిష్ణ రెడ్డి, వార్డు మెంబర్స్ నరికొండ శ్రీనివాసరాజు, ముకర. దొనేష్,కమల్ పాషా,సీనియర్ జర్నలిస్ట్ మునుకూరు అప్పి రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది చంద్ పాషా, వేలాద్రి, బాబు రావు,ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా

పోరాడిన ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయం

- చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం సెప్టెంబర్ 26(ప్రజా కలం న్యూస్)

సమాజంలోని అసమానతలకు ఎదురొడ్డి, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని , వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం ఖమ్మం , వైరా రోడ్డులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాదు ట్యాంక్ బండ్ పై పెట్టాలని డిమాండ్ చేశారు . చాకలి ఐలమ్మ భూ పోరాటం , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు . ఆమె పోరాట పటిమ , ధైర్యసాహసాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచాయని , నేటి తరానికి కూడా ఆమె జీవితం ఆదర్శప్రాయమని అన్నారు . కొత్త కొండ శ్రీలక్ష్మి మాట్లాడుతూ జనగం జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు . సమాజ హితం కోసం పోరాడిన



మహనీయుల త్యాగాలను , వారి సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి , వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు . తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని , మహిళా శక్తిని చాటి చెప్పారని కలెక్టర్ అన్నారు. ఆమె ఆశయాలు , పోరాట విలువలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి.జ్యోతి , దుంపటి నగేష్ , సట్టు వెంకటేశ్వర్లు , ఎడపల్లి భాస్కర్ , పడిగెల కృష్ణవేణి , కనతాల వెంకన్న , వల్లంకొండ కొండలు , ఎడపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం

- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 131వ జయంతి వేడుకలు

- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 26 (ప్రజా కలం): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆమె జీవిత చరిత్ర, సమాజం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. దొరల దౌర్జన్యాలు, అణచివేతలకు ఏమాత్రం భయపడకుండా ఐలమ్మ ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారని ఎస్పీ పేర్కొన్నారు. ఆమె ధైర్య సాహసాలు,పోషించిన పాత్ర నాటి సామాజిక పరిస్థితుల్లో ఒక మహిళగా ఆమె ప్రదర్శించిన తెగువ, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ఎంతో గొప్పవని తెలిపారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆమె పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ధీరజ్‌కు ఘన సన్మానం



తానూర్, సెప్టెంబర్ 26(ప్రజా కలం):

మండలంలోని ఝరీ(బి) జడ్పీహెచ్ఎస్ హిందీ ఉపాధ్యాయుడు ధీరజ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడంతో శనివారం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,యువ నాయకుడు గైక్వాడ్ సాయినాథ్ ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు, విద్యార్థుల భవిష్యత్తు, నైతిక విలువల రూపకల్పనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు, హెచ్ఎం అలేఖ్య రెడ్డి, నాగేందర్, ఓం ప్రకాష్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ త్యాగాలు నేటి తరానికి ఎంతో ఆదర్శం

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 26:

మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీలో ఘనంగా నిర్వహించిన చాకలి ఐలమ్మ గారి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన వీరోచిత పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ గారు,గ్రంధాలయ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి గారు,మార్కెట్ కమటి చైర్మన్ బేక్కరి అనిత మధుసూదన్ రెడ్డి గారు,పలు డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తెలంగాణ ముద్దుబిడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ

ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి తల్లాడ మండల కాంగ్రెస్ కమిటీ



తల్లాడ, సెప్టెంబర్. 26 ప్రజా కలం న్యూస్ : చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. నాటి నిజాం పాలనలోని నిరంకుశత్వానికి, దొరల పెత్తందారీ వ్యవస్థకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ఐలమ్మ అన్నారు.ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, తన కుటుంబం సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.ఆమె పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవం, ధైర్యసాహసాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మారెళ్ల మల్లికార్జునరావు, పగడాల లచ్చిరెడ్డి, కోడూరు రాము, చారీ, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

సామాజిక న్యాయం సమానత్వం ఆత్మగౌరమే ఆమె నినాదాలు

- తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి మనోభావం

తల్లాడ సెప్టెంబర్ 26, ప్రజా కలం న్యూస్ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ.అణగారిన వర్గాల కోసం,పేదల భూమి కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన పోరాట పటిమను స్మరించుకుంటూ తల్లాడ ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలో ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో ఆమె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి,ఆర్ ఐ లు,ఆ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది,సహా సిబ్బంది,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మర్కోడులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 26, ప్రజాకలం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సరుకులు మరింత సులభంగా, పారదర్శకంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు.

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డుల



ద్వారా లబ్ధిదారుల వివరాలు మరింత క్రమబద్ధంగా నమోదు కావడంతోపాటు, ప్రభుత్వ సేవలను పొందడంలో ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

అర్హత ఉన్నప్పటికీ కార్డులు పొందని వారు సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, సుతారి కృష్ణ,కొమరం హనుమంతరావు,రాము, బూర్ణ సతీష్, తాళ్లపల్లి శేఖర్, బూర్ణరవి, జిపివో రమణ, జినిసి సేల్స్ మెన్ లక్ష్మయ్య,వంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మందమర్రి, సెప్టెంబర్ 26, (ప్రజాకలం) ప్రతినిధి..

మంచిర్యాల జిల్లా,మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ హాజరయ్యారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ, దొరల దౌర్జన్యాలకు తలవంచక, రజాకారుల పెత్తనానికి భయపడక, అన్యాయానికి ఎదురునిలిచి అనగారిన ప్రజల గొంతుకగా మారిన ధీరవనిత ఆమె అని .అటువంటి గొప్ప యోధురాలి జయంతి వేడుకలను జీఎం కార్యాలయంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరం, గర్వకారణం అని అన్నారు.ప్రజాస్వామ్య పోరాటాలకు మార్గదర్శి చాకలి ఐలమ్మ నేటి యువత, ముఖ్యంగా మహిళలు ఆమె ధైర్యాన్ని,ఆత్మవిశ్వాసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. మన సమాజంలో న్యాయం, సమానత్వం కోసం పనిచేస్తూ, కష్టపడే తత్వాన్ని గుర్తింపునివ్వడమే మనం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డిజిఎం (పర్సనల్) సిహెచ్.అశోక్, సీఎం ఓఏఐ జాయింట్ సెక్రటరీ కె.రవి, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం)బాలాజీ భగవతి ,ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) ఆర్.వి.ఎస్. ఆర్. కె. ప్రసాద్, డిజీఎమ్ (సర్వే) భూక్య దేశాయ్,ఎస్ అండ్ పిసి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పి ఓ (పర్సనల్) ఎం.కార్తీక్, డి వై ఎఫ్ ఎం (ఎఫ్ అండ్ ఏ) ఏ. సరిత, ఏఐటియుసి(ఫిట్ సెక్రటరీ) జిఎం ఆఫీస్,గీతిక, జిఎం ఆఫీస్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 26 । ప్రజా కలం

తెలంగాణ ఆత్మగౌరవానికి, ధిక్కార స్వరానికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం ధరూర్ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి బాసు హనుమంతు నాయుడు పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. నాటి రాచరిక పాలనలో తెలంగాణ రైతాంగ హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. భూస్వామ్య వ్యవస్థను ఎదిరిస్తూ ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, న్యాయం కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలోనూ ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రజలకు ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు చాటిచెప్పేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమె జయంతిని



అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని ప్రారంభించిందని ఆయన అన్నారు.ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా మహిళలు, శిశు సంక్షేమం, రైతాంగం, బహుజన వర్గాల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు నిజమైన నివాళి అని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి. రాఘవేంద్ర రెడ్డి, అల్లపాడు ప్రతాప్, మోనేష్ మరోజు, వెంకటేష్ నాయుడు, రాజారెడ్డి, సి.కె. రంగన్న, చక్రిధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శేఖర్ నాయుడు, డ్యామ్ శ్రీను, రమేష్, చంద్రశేఖర్, రాముడు, మల్లికార్జున్, మహేందర్, రామంజి, శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యవస్థపై ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి



సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు

గద్వాల । సెప్టెంబర్ 26 । ప్రజా కలం

ఎన్నికల వ్యవస్థ పై వస్తున్న ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు అన్నారు. శనివారం గద్వాలలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాలు, ఎన్నికల ప్రక్రియ పారదర్శకతపై వ్యక్తమవుతున్న అనుమానాలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు సిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరోపణలపై వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలకు కేవలం ప్రకటనలతో కాకుండా పూర్తిస్థాయి విచారణ, అవసరమైన రికార్డుల బహిరంగీకరణ, బాధ్యత నిర్ధారణ ద్వారా సమాధానం ఇవ్వాలని కోరారు.ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తనపై వస్తున్న ఆరోపణలకు నైతిక బాధ్యత వహించి పదవికి రాజీనామా చేయాలని బి. ఆంజనేయులు డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణకు ఆదేశించాలని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జోక్యం చేసుకుని విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని ఆయన అన్నారు. ఆరోపణలపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, ఎన్నికల సంఘం జవాబుదారీతనం, పారదర్శకతతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్కూర్ రంగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, ప్రవీణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

- ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

- విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 26: తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య గడీల అహంకారాన్ని ఎదిరించి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి నిరంతర ఆదర్శమని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ ప్రాంగణంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం గళమెత్తి నిజాం నిరంకుశ పాలనపై దండెత్తిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. హక్కుల సాధనలో ఆమె ప్రదర్శించిన తెగువ, పోరాట పటిమ యువతకు ఎల్లప్పుడూ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఐలమ్మ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, శ్రీనివాస్ యాదవ్, మైత్రి యాదయ్య, రమేష్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజు, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ప్రజా సంఘాల ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్రణాళికపై

సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమం




తానూర్,సెప్టెంబర్ 26(ప్రజా కలం): మండల కేంద్రమైన తానూర్ లోని రైతు వేదికలో శనివారం ఎంపీడీఓ శ్రీధర్ అధ్యక్షతన 'వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్లాన్' మరియు 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ చట్టం-2025' పై సామర్థ్య పెంపు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ మాట్లాడుతూ... గ్రామీణాభివృద్ధి పథకాల సమర్థవంతమైన ప్రణాళిక, వివిధ శాఖల సమన్వయం మరియు గ్రామ పంచాయతీ స్థాయిలో పథకాల అమలు తీరుపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఎంఈఓ నరేందర్, ఏపీఎం సులోచన, ఏపీఓ శివలింగంలతో పాటు మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది (వీఓలు), టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవలు అందించాలి

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మరియు సభ్యులను అభినందించిన ప్రభుత్వ విప్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 26: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబ్‌నగర్ జిల్లా శాఖ నూతన చైర్మన్‌గా కేఎస్ రవికుమార్ చైర్మన్‌గా, ఉపాధ్యక్షులుగా రామకృష్ణయ్య, కోశాధికారిగా జి.రమణయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి తో పాటు సభ్యులు బాబు చింతలపల్లి (సి. బాబుల్ రెడ్డి), బొండిగ విష్ణు జనార్దన్ , చిగుళ్లపల్లి, లక్ష్మీనారాయణ, దేవిక బాదిమి, ధర్మరాజు ఎస్., జి. శామ్యూల్, జక్కని తిరుపతి రెడ్డి, మగంతల జయ రాములు, పుట్టపాగ రఘుపతి, రవి కుమార్ యాదవ్ వై., సురభి జగపతి రావు, వి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంతర్జాతీయ సేవా సంస్థ అయిన రెడ్‌క్రాస్ ద్వారా జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు బాధితులకు తక్షణమే అండగా నిలవాలని సూచించారు. సమాజంలో ప్రాణదాతలుగా నిలిచే రక్తదాన శిబిరాలు, ఉచిత ఆరోగ్య సేవలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ స్థాయి వరకు మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తానూర్‌లో భక్తిశ్రద్ధలతో జెండా పున్నమి వేడుకలు!

తానూర్, సెప్టెంబర్ 26 (ప్రజా కలం):మండల కేంద్రమైన తానూర్‌లో శనివారం జెండా పున్నమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి, పోచమ్మ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలను రంగురంగుల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లకు పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ సుగంధ-మాధవరావు పటేల్ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



యువ టూరిజం విజేతలకు పురస్కారాలు



పెద్దపల్లి,సెప్టెంబర్ 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026 వేడుకల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా పర్యటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీలు శనివారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాలలో విభాగంలో ప్రథమ స్థానం తెలంగాణ గురుకుల పాఠశాల గర్రెపల్లి,ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ కమాన్ పూర్,తృతీయ స్థానం జడ్పీహెచ్ఎస్ జూలపల్లి సాధించగా, కళాశాలల విభాగంలో ప్రథమ స్థానం జిజెసి గర్ల్స్ గోదావరిఖని,ద్వితీయ స్థానం తెలంగాణ గురుకుల పాఠశాల గర్రెపల్లి, తృతీయ స్థానం జిజెసి కమాన్ పూర్ విజయం సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బహుమతులు,సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.?ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కల్పన,జిల్లా ఉపాధి అధికారి,జిల్లా పర్యాటక నోడల్ అధికారి ఎం.రాజశేఖర్, జిల్లా యువజన క్రీడల అధికారి ఏ.సురేష్ విద్యాశాఖ అధికారి శారద,వి.అంజయ్య, కుమారస్వామి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ త్యాగాలు చిరస్మరణీయం

- జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష

పెద్దపల్లి,సెప్టెంబర్ 26:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, పేదలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం



తన జీవితాన్ని అంకితం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ ఆదర్శనీయమని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ శ్రీమతి దాసరి ఉష అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బీసీ జేఏసీ చైర్మన్ శ్రీమతి దాసరి ఉష ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం ఐలమ్మ చేసిన కృషిని స్మరించుకుంటూ,ఆమె పోరాట పటిమను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరికీ చాకలి ఐలమ్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు రామ్ మూర్తి,బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,బీసీ జేఏసీ రజక కన్వీనర్ బొడ్డుపల్లి లక్ష్మణ్,సిరవేన స్వప్న, శారద,అబ్దుల్ మాలిక్,అశోక్,శ్రవణ్,రాహుల్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్‌గా ఎరబాటి వెంకటేశ్వర రావు
- వైస్ చైర్మన్‌గా సాదుల వెంకటేశ్వర్లు



పెద్దపల్లి,సెప్టెంబర్ 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖకు నూతన కార్యవర్గం కొలువుదీరింది. శనివారం నిర్వహించిన ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి ముస్త్యాల రాజశేఖర్ అధికారికంగా ప్రకటించారు.ఈ నూతన కార్యవర్గంలో చైర్మన్‌గా ఎరబాటి వెంకటేశ్వర రావు,వైస్ చైర్మన్‌గా సాదుల వెంకటేశ్వర్లు,కోశాధికారిగా పంపాటి శ్రీకాంత్ ఎన్నికవగా,రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా కావేటి రాజగోపాల్ బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఉప్పు రాజ్‌కుమార్, గంట్ల రామచంద్ర రెడ్డి,మహమ్మద్ అబ్దుల్ మోయిద్, మెడగోని వెంకటేష్,అల్వూరి సంపత్ రావు,వేల్పుల రమేష్,గూళ్ల అంజన్ కుమార్,దూడం వెంకట సాంబమూర్తి ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీ పదవీకాలం ఎన్నికల సెప్టెంబర్ 26 నుండి 05 అక్టోబర్ 2029 వరకు కొనసాగనుంది. ఈ మూడేళ్ల కాలంలో ప్రజా సేవలు అందించడం,విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయక కార్యక్రమాలు చేపట్టడం వంటి రెడ్ క్రాస్ సేవా కార్యకలాపాల్లో నూతన కార్యవర్గం కీలక పాత్ర పోషించనుంది. ఈ ఎన్నికల వివరాల సమాచార ప్రతిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి,సీఈఓకు సమర్పించినట్లు ఎన్నికల కార్యాలయం పేర్కొంది.

ఐలమ్మ త్యాగాలు చిరస్మరణీయం

- గర్మిళ్లపల్లిలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఐనవోలు, సెప్టెంబర్ 26:– (ప్రజా కలం ప్రతినిధి) ఐనవోలు మండలం గర్మిళ్లపల్లి గ్రామంలో శనివారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల పెద్దలు వెంకటయ్య, బాబు, గ్రామ సర్పంచ్ రోజా అశోక్, ఉపసర్పంచ్ ఎల్లగౌడ్, వార్డు సభ్యులు జంపయ్య, సునీల్, రాజు, అనిల్, అశోక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంట రాజు, ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ బాలబోయిన రాజు, సర్వర్, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కులాల పెద్దలు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,సెప్టెంబర్ 26:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజలకు మెరుగైన సేవలు అందేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.శనివారం కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని శాఖల వారీగా పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీరు,విద్యుత్ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని,విబిజీ రాంజీ పథకం కింద పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని, అడ్మిషన్లను పెంచేందుకు ప్రజాప్రతినిధులు,తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు.పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్స్ ద్వారా విద్యార్థులు సాధారణంగా ఆరు నెలల్లో నేర్చుకునే విషయాలను కేవలం 45 రోజుల్లోనే సులభంగా గ్రహించవచ్చని పేర్కొన్నారు.తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించి,బోధనా విధానాన్ని పరిశీలిస్తూ ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు,బాలింతలు, పిల్లలకు పోషకాహారం సరిగ్గా అందేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పురాతన భవనాన్ని పరిశీలించి వైద్య సేవలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమాల,ఎంపీడీవో సురేందర్ కుమార్,తహసీల్దార్ రాముడు,మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి,స్థానిక సర్పంచ్‌లు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం

- ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్‌దే: మాజీ మంత్రి హరీశ్‌రావు



గజ్వేల్:26 సెప్టెంబర్
(ప్రజా కలం ప్రతినిధి)

భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం మహిళా శక్తికి, ఆత్మగౌరవానికి, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు.గజ్వేల్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట చరిత్రను వారు గుర్తు చేసుకున్నారు.నిజాం కాలంలో భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీ వంటి అణచివేతలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. తన భూమి, పంటను కాపాడుకో వడంతో పాటు అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆమె ధైర్యంగా పోరాడారని,ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయక మన్నారు. “చాకలి ఐలమ్మ అంటే ఒక పేరు కాదు.. ఒక పోరాట స్ఫూర్తి” అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని హరీశ్‌రావు అన్నారు. ఐలమ్మ వంటి తెలంగాణ వీరుల చరిత్రను గుర్తించి,వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు వరిచయం చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందన్నారు.కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా,ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చాకలి ఐలమ్మ భవన్ నిర్మాణానికి రూ.కోటి నిధులు కేటాయించి, ప్రత్యేకంగా నిలిచేలా భవనాన్ని నిర్మించారని తెలిపారు. ఐలమ్మ పేరుతో నిర్మించిన ఈ భవనం ఆమె పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.అలాగే పాండవుల చెరువును కేసీఆర్ ఆధ్వర్యంలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల ద్వారా గజ్వేల్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కేసీఆర్ కృషి చేశారని అన్నారు.ప్రస్తుతం గోదావరి నదిలో నీరు వృథాగా వెళు ్తన్నా ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో వేసిన రోడ్లు దెబ్బతిన్నా కనీసం ప్యాచ్‌వర్క్ చేయడం లేదన్నారు. జిల్లా ఆసుపత్రి,మాతా శిశు ఆసుపత్రులను నిర్మించి పేదలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేసినప్పటికీ, ప్రస్తుతం వైద్యులు,మందుల కొరతతో ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి దారుణంగా మారిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన భవనాలు, అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదని,కనీసం వాటికి సున్నాలు వేసే పరిస్థితి కూడా లేదని హరీశ్‌రావు విమర్శించారు. చాకలి ఐలమ్మలాంటి ధైర్యశాలి మహిళల పోరాట చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని,వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్,వైస్ చైర్‌పర్సన్ కల్యాణకర్ పద్మాబాయి నర్సింగరావు, వట్టణ అధ్యక్షుడు నావాజ్ మీరా, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి,దయాకర్ రెడ్డి, ర్యాగల దుర్గయ్య,కౌన్సిలర్లు కప్ప మమత, గోలి మమత, మురళి,అత్తెల్లి శ్రీనివాస్,బొగ్గుల న్వవ్న నురేష్, మామిడి శ్రీధర్ కనకసేన,గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం ప్రధాన కార్యదర్శి రాంగారి శ్రీధర్,గజ్వేల్ రజక సంఘం గౌరవ అధ్యక్షుడు శివ రాజయ్య,అధ్యక్షుడు ఎల్లన్నగారి రాములు,ఎర్రవాడ బాలకృష్ణ,ఎర్రవాడ నాగరాజు,ఎల్లన్నగారి మల్లయ్య, శంబుగారి కనకయ్య,రామగారి ప్రవీణ్, ఎర్రవాడ వెంకటేశం,ఎర్రవాడ బిక్షపతి, ఎర్రవాడ తిరుపతి,ఎర్రవాడ స్వామి తదితర రజక సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





హనుమాన్ ఆలయం వద్ద వినాయకుడికి ఘనంగా వీడ్కోలు

రూ.50 వేల లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న మామిడి పల్లి భాను ప్రసాద్

ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 26 మెదక్ రేగోడులోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి నవరాత్రుల సందర్భంగా పూజారి విట్టల్ రావు మహారాజ్ చేతుల మీదుగా ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ ప్రసాదాన్ని వేలం వేయగా గ్రామానికి చెందిన మామిడి పల్లి భాను ప్రసాద్ రూ. 50 వేలతో దక్కించుకున్నారు. అనంతరం వినాయకుడి శోభాయాత్రను చిన్నారులు, యువకుల నృత్యాలతో వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడికి వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో PACS మాజీ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, వైస్ చైర్మన్ రాధ కిషన్, మాజీ వీఓఏ నర్సింలు, మాజీ సర్పంచ్ కృష్ణ, రామాగౌడ్, సుభాష్, చంద్రశేఖర్, పోలీస్ వీరేశం, రాజ్ కమల్, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ తూర్పు సంతోష్ కుమార్ గోవింద్ జైన్ హౌసింగ్ ఏఈ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో అవకతవకలు.. విచారణకు డిమాండ్

- కలెక్టర్‌ను కలిసిన గద్వాల బీఆర్ఎస్ కౌన్సిలర్లు



గద్వాల ప్రతినిధి। సెప్టెంబర్ 26। ప్రజా కలం గద్వాల మున్సిపాలిటీలో వసూలు చేసిన పన్నుల విషయంలో అవకతవకలు జరిగాయంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం కలెక్టర్‌ను కలిసి పన్నుల వసూళ్లకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీలో పన్నుల వసూళ్ల ప్రక్రియ, సంబంధిత రికార్డులను పరిశీలించి అవకతవకలు జరిగినట్లయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు సంటన్న, చిన్న రాముడు, జగదీశ్, మోహన్ యాదవ్, నర్సింహ, గువ్వల గోపాల్, బీఆర్ఎస్ నాయకులు చిత్తారి కిరణ్, కమ్మరి రాము తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచనలో ప్రథమ బహుమతి

- విద్యార్థినిని అభినందించిన జిల్లా కలెక్టర్



గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 26 । ప్రజా కలంవీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని ఇటిక్యాల మండలం ఉదండాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మల్దకల్ మండలం అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఇందు జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించింది.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, జిల్లా రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శుల చేతుల మీదుగా విద్యార్థినికి మెమెంటో, జ్ఞాపిక, శాలువాతో పాటు రూ.20,000 నగదు బహుమతి అందజేశారు.జిల్లాకలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్ విజేత విద్యార్థినిని అభినందించి, ఆమె ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీలో విజయం సాధించిన విద్యార్థిని ఇందు, గైడ్ టీచర్ అనిత, ధనుంజయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, సర్పంచ్ తూము కృష్ణారెడ్డి, చైర్మన్ మరియమ్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

బోడ అమృతండాలో ఘనంగా గణేశుడి శోభాయాత్ర

భక్తి శ్రద్ధలతో భక్తులు గణేశుడికి ఘన వీడ్కోలు
రూ.36 వేలతో లడ్డూను దక్కించుకున్న విజయ్ దంపతులు



మరిపెడ: ప్రతినిధి ప్రజాకాలం న్యూస్ సెప్టెంబర్ 26 మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 5వ వార్డు బోడ అమృత్ తండాలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 5వ వార్డు కౌన్సిలర్ బోడా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో బోడ అమృత్ తండా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల నినాదాల నడుమ యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో వీఆర్ హోటల్ విజయ్ దంపతులు రూ.36,000కు లడ్డూను దక్కించుకున్నారు. పట్టు వస్త్రాలను బోడ నవీన్ రూ.3,116కు, హుండీ కప్పును నిఖిల్ నవీన్ రూ.5,600కు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు బోడ అమృత్ తండా ప్రజల సహకారంతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు డీజే చరణ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ బోడ రెడ్డి, డీజే చరణ్, సాయికుమార్, నరేష్, సుధాకర్, రాజా, మహేష్, భూక్య తిరుపతి, ఇందు, అఖిల్, అంకేష్, పవన్, సుమిత్, గండి సాయి, బోడ మంచా. లాలూ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సోషల్ మ్యాప్‌తో సమగ్ర ప్రణాళిక



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రజా కలం:జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోషల్ మ్యాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కే. భగవంతు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీడీ శ్రీనివాస్, ఎంపీడీఓ ఆంజనేయ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల అవసరాలు, మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న వనరులు, సమస్యలను గుర్తించి వాటి ఆధారంగా గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించేందుకు సోషల్ మ్యాప్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించాలని సూచించారు. సర్పంచ్ కే. భగవంతు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సోషల్ మ్యాప్ దోహదపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 29న వనపర్తి జిల్లాకు జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ రాక కలెక్టర్

వనపర్తి సెప్టెంబర్ 26 (ప్రజా కలం) వనపర్తి జిల్లాలో ఈ నెల 29 న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సంబంధిత సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుల పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలు, నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.



సెప్టెంబర్ 28న వనపర్తి జిల్లాకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి రాక

వనపర్తి సెప్టెంబర్ 26(ప్రజా కలం) సెప్టెంబర్ 28న వనపర్తి జిల్లాకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నట్లు మంత్రిత్వ శాఖ నుండి శనివారం అధికారిక షెడ్యూల్ విడుదల చేశారు. వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం 10.30 గంటల నుండి ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించిన ఉన్నతాధికారులతో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలకు సంబంధించిన అంశాల పై సమీక్ష నిర్వహించనున్నారు.అంతకు ముందు ఉదయం 9.30 గంటలకు పెద్దమందడి మండలం వెల్టూర్ దగ్గర తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం వనపర్తి మండలం చిట్యాల గ్రామ పరిధిలో మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం భవనానికి శంకుస్థాపన చేయనున్నారు.



బడంగ్‌పేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య

మహేశ్వరం, సెప్టెంబరు 26 (ప్రజా కలం):

బడంగ్‌పేట్ సర్కిల్-16 జీహెచ్ఎంసీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ



కమిషనర్ వి. సమ్మయ్య చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం చిరస్మరణీయమన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆమె చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ త్యాగాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్కిల్-16 అధికారులు, సిబ్బంది పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ గజ్జల రాంచందర్

మహేశ్వరం, సెప్టెంబర్ 26 (ప్రజా కలం):

బాలాపూర్ మండల కేంద్రం జిల్లెలగూడలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లెలగూడ రజక అభివృద్ధి సంస్థ 1, 2 కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్, మాజీ కార్పొరేటర్ గజ్జల రాంచందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కమిటీ సభ్యులు గజ్జల రాంచందర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గజ్జల రాంచందర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.



రూ.8.10 లక్షలకు అల్మాస్‌గూడ గణేశుడి లడ్డూ

మహేశ్వరం, సెప్టెంబరు 26 (ప్రజా కలం):

బాలాపూర్ మండలం అల్మాస్‌గూడలోని రామాంజనేయ భక్తి భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెయిన్ గణేశుడి లడ్డూ వేలం పాట శనివారం ఘనంగా నిర్వహించారు. గణేశ్ నిమజ్జన ఊరేగింపులో భాగంగా నిర్వహించిన వేలంలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొని పోటీపడ్డారు. ఆకుల శ్రీనివాస్, ఆర్‌జేఆర్ అసోసియేట్స్ మధ్య హోరాహోరీగా సాగిన వేలం చివరకు రూ.8 లక్షల 10 వేల వద్ద ముగిసింది. ఆర్‌జేఆర్ అసోసియేట్స్ తరఫున రామిడి జంగారెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంలో ఆర్‌జేఆర్ అసోసియేట్స్ తరఫున రామిడి అరవింద్‌రెడ్డి, రామిడి సాయిచరణ్‌రెడ్డి, రామిరెడ్డి అఖిల్‌రెడ్డి, రామిడి దీక్షిత్‌రెడ్డి, రామిడి రామ్‌రెడ్డి, రామిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం రామాంజనేయ భక్తి భజన మండలి సభ్యులు లడ్డూను ఆర్‌జేఆర్ అసోసియేట్స్ సభ్యులకు అందజేశారు.





ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో 57వ ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ సంగి రమేష్

-ముఖ్య అతిథి సీఐ రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 26 (ప్రజా కలం):

మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 57వ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ సంగి రమేష్ అధ్యక్షత వహించగా, మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ జహీదా బేగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సీఐ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, మానవతా విలువలను పెంపొందించి సమాజాభివృద్ధికి కృషి చేసే పౌరులుగా మలచడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని అన్నారు. యువత డ్రగ్స్ మరియు ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంగి రమేష్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. సమాజం పట్ల సానుకూల దృక్పథంతో సేవాభావాన్ని అలవర్చుకోవాలని, మార్పు అనేది యువతలోనే మొదలవుతుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో చేరాలని పిలుపునిచ్చారు.గౌరవ అతిథి విప్రో అసిస్టెంట్ మేనేజర్ రవిచంద్ర మాట్లాడుతూ.. విద్యతోపాటు సామాజిక స్పృహను పెంపొందించుకునే విద్యార్థులే దేశానికి ఉత్తమ పౌరులుగా, నాయకులుగా ఎదగగలరని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూకీ మాట్లాడుతూ.. పరిసరాల పరిశీలన, సామాజిక సమస్యలపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత కలిగిన యువకులుగా మారాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ జహీదా బేగం మాట్లాడుతూ వాలంటీర్లు పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, నూతన విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నృత్య ప్రదర్శనలతో అలరించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎస్సై ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ శ్రీహరి రెడ్డి, నరేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ గోపాల్, చెన్నోజి, శ్రీదేవి, డాక్టర్ ఫర్హాత్, కుమార్, శిరీష, ప్రవళిక, సునీత, స్నేహ, రమేష్, సుమతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫ్యూచర్ సిటీ భూసేకరణ సమస్యలపై ఉన్నత స్థాయి భేటీ



హైదరాబాద్, సెప్టెంబరు 26 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని భారత్ ఫ్యూచర్ సిటీ భూసేకరణకు సంబంధించిన సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమావేశంలో పాల్గొని కమిషన్ చైర్మన్‌తో భూసేకరణ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలు, అవాంతరాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. భూసేకరణకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, చట్టపరమైన మార్గాలపైనా చర్చించారు. ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ఎదురవుతున్న ప్రతిబంధకాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన సమస్యలన్నింటికీ త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రూ.2 లక్షలకు గణేశుడి లడ్డూ



మహేశ్వరం, సెప్టెంబరు 26 (ప్రజా కలం):

బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని దావత్‌ఖాన్‌గూడ శ్రీ రత్న కాలనీలో గణేశుడి లడ్డూ వేలం పాట ఘనంగా నిర్వహించారు. శ్రీ రత్న కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో అదే కాలనీకి చెందిన బానావత్ సురేష్ నాయక్, శిరీష దంపతులు రూ.2 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ శ్రీ రత్న కాలనీ గణనాథుడి లడ్డూను దక్కించుకునేందుకు గత ఏడాది నుంచే ప్రయత్నిస్తున్నానని తెలిపారు. భగవంతుడి కృపతో ఈ ఏడాది లడ్డూ ప్రసాదం దక్కడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి యాదయ్య, సభ్యులు వాసుదేవరెడ్డి, శ్రీరామ్ కుమార్, శ్రీనివాస్‌రావు, మధు, డేనియల్, విజేందర్, కార్తీక్, దేవేందర్, దివాకర్, కిరణ్, రాజేందర్, రాజు, జి.ఎల్. విజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్గుల్ బస్ స్టాండ్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- బడంగ్‌పేట్ 61వ డివిజన్ అధ్యక్షులు బంగారి అశోక్

- జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్



మహేశ్వరం, సెప్టెంబర్ 26 (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ డివిజన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామ బస్ స్టాండ్ వద్ద చాకలి ఐలమ్మ, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి, అలాగే ఆర్థిక సంస్కరణల శిల్పి, భారత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ 61వ డివిజన్ అధ్యక్షులు బంగారి అశోక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, మాజీ వార్డు మెంబర్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంగారి ఐలయ్య, శంకర్, దండు వెంకటేష్, మర్రి శశాంక్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, మర్రి తిరుపతి రెడ్డి, గట్టు బాలకృష్ణ, బండి కుమార్ యాదవ్, బాలరాజ్ గౌడ్, బంగారి శేఖర్, విజయ్, గడ్డం మాధవరెడ్డి, యాతం కుమార్ యాదవ్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, ఎం. నాగరాజు, బంగారి మురళి, లక్ష్మిశెట్టి మనోహర్, బంగారి భాను, జనార్ధన్, శివ, కే. నాగరాజు, బంగారి స్వామి, సంతోష్, నారాయణ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, రజక సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఊట్లపల్లిలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు

మహేశ్వరం, సెప్టెంబరు 26 (ప్రజా కలం):

ముచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఊట్లపల్లిలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సహకారంతో కేంద్ర నిధుల నుంచి మంజూరైన నిధులతో ఈ పనులను చేపడుతున్నారు. ముచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్



ఊటు పద్మ మహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఊటు పద్మ మహేందర్ మాట్లాడుతూ ముచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ ఇంద్రసేనా రెడ్డి, ఉప సర్పంచ్ తెరటి రవి, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ రేపని రవీందర్, వార్డు సభ్యులు మాదారం పద్మ, కృష్ణ గౌడ్, శంకరి వెంకటేష్, బొర్రా చెన్నయ్య, బండ అనిత వెంకటేష్, కోటిగాని అశోక్, కమ్మరి నర్సింహా, సిద్దిగారి పుణ్యాలు, శేఖర్, గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్, దర్శన్, నరేష్, గణేష్, కారోబార్ మొయ్యరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి

రవీంద్రభారతి, సెప్టెంబరు 26 (ప్రజా కలం):

తెలంగాణ వీరనారి, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ భూస్వామ్య అణచివేత, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలిచి భూమి, భుక్తి కోసం పోరాడిన ధీశాలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాట పటిమ, ధైర్యసాహసాలు నేటి తరానికి, ముఖ్యంగా మహిళలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని సమాజం స్మరించుకోవాలని అన్నారు.



ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 26:


నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పుప్పాల నరేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు. బహుజన మహిళల ఆత్మగౌరవానికి ఆమె ప్రతీకగా నిలిచారని, ఆమె పోరాట పటిమ, జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీరనారి ఐలమ్మకు నివాళులర్పించారు.

వేములగట్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ జయంతి



గజ్వేల్:26 సెప్టెంబర్
(ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ వట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో వేములగట్ గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ దొరల అరాచకాలు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.

అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రజకుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని నిర్దిష్ట చర్యలు చేపట్టాలని,వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు కర్రోళ్ల నర్సింలు,గౌరవ అధ్యక్షుడు ప్యాట బాబు, పుల్లయ్యగారి నారాయణ, మంగరి స్వామి,కర్రోళ్ల బిక్షపతి, ముత్తమ్మ,బాలయ్య,తిప్పరం కిష్టయ్య,కొండరి కృష్ణ,ప్యాట కాసిర్, కాడి సత్తయ్య,ప్యాట నడిపి బాబు, మంగరి శిరీష్,తీగుల్ల ఎల్లయ్య, పుల్లయ్యగారి బాలలక్ష్మి,తిప్పరం నర్సమ్మతో పాటు రజక సంఘం నాయకులు,గ్రామ పెద్దలు,భవాని, భార్గవి,నిఖిల్,బిట్టు,శ్రవణ్ తదితర స్థానిక యువకులు పాల్గొన్నారు.

ముంబయి అంబేడ్కర్ స్మారక స్థలంలో జక్రాన్‌పల్లి బహుజన నేత

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)సెప్టెంబర్ 26:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సమాధి స్థలమైన ముంబయిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం 'చైత్యభూమి'ని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకుడు, బహుజన వాది మహేష్ మహారాజ్ శనివారం ప్రత్యేకంగా



సందర్శించారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామానికి చెందిన ఆయన ముంబయి పర్యటనలో భాగంగా ఈ స్మారక స్థలానికి విచ్చేశారు.

చైత్యభూమి వద్దకు చేరుకున్న మహేష్ మహారాజ్‌కు స్థానిక బహుజన నాయకుడు గుర్రం నరేష్ మహారాజ్ ఘన స్వాగతం పలికారు. అక్కడ స్థానిక మరాఠా దళిత, బహుజనులు కుటుంబ సమేతంగా తరలివచ్చి బాబాసాహెబ్ అంబేడ్కర్ సమాధి వద్ద దీపాలు వెలిగించి నివాళులర్పించే విధానాన్ని, అక్కడి పవిత్ర వాతావరణాన్ని ఆయనకు వివరించారు.

ఈ సందర్భంగా మహేష్ మహారాజ్ మాట్లాడుతూ.. కోట్లాది మంది భారతీయుల స్థితిగతులను మార్చి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేడ్కర్ గారి సమాధి స్థలాన్ని సందర్శించడం తనకు ఎనలేని స్ఫూర్తినిచ్చిందన్నారు. ముంబయికి వచ్చే ప్రతి దళిత, బహుజన బిడ్డ తప్పక సందర్శించాల్సిన గొప్ప ప్రేరణాత్మక స్మారక స్థలం చైత్యభూమి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకుడు దాసరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలు సహకరించాలి

-బాల్య వివాహాలు నిర్వహించే మత పెద్దలపై చట్టపరమైన చర్యలు .
-బాల్య వివాహ రహిత జిల్లాగా సంగారెడ్డి .. జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి .

సంగారెడ్డి, ప్రతినిధి
సెప్టెంబర్ 26 (ప్రజా కలం):

బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలు తమవంతు సహకారం అందించాలని జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి కోరారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, స్కోప్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో బాల్య వివాహంతో బతుకు ఆగం-- బాల్య వివాహ నిషేధ చట్టం-2006 అంశంపై శనివారం జిల్లాలోని పూజారులు, పాస్టర్లు, ముస్లిం మత పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21



సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు నిర్వహిస్తే సంబంధిత మత పెద్దలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివాహాలు నిర్వహించే సమయంలో వధూవరుల పుట్టిన తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని మత పెద్దలకు సూచించారు. అన్ని మతాల మత పెద్దల సహకారంతో సంగారెడ్డి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ రాజా రెడ్డి మాట్లాడుతూ .. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, మత పెద్దలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. డీసీఆర్‌బీ సీఐ రమేష్ మాట్లాడుతూ .. బాల్య వివాహాలకు పాల్పడితే చట్టపరంగా శిక్షలు ఉంటాయని, రూ.1 లక్ష వరకు జరిమానా, రెండేళ్ల వరకు కారాగార శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసీపీవో) రత్నం మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. బాల్య వివాహాల నివారణలో మత పెద్దల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. స్కోప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శ్రీ ఉప్పలయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో బాలల సంక్షేమ సమితి సభ్యులు వెంకటేశం, విష్ణుమూర్తి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ యాదగిరి, డీసీపీయూ సిబ్బంది లింగం, జిల్లాలోని సుమారు 100 మంది మత పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మను 'తెలంగాణ తల్లీ'గా ప్రకటించాలి

ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు: మోర్తాడ్‌లో బహుజన నేతల డిమాండ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 26:

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మను అధికారికంగా "తెలంగాణ తల్లీ"గా ప్రకటించాలని బహుజన నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం



నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి బెజ్జోర లావణ్య మహారాణి, మమత మాలజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జరిగిన సభలో బహుజన నేతలు మాట్లాడుతూ... నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య దోపిడీకి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె అందించిన స్ఫూర్తితో నేటి నయా బ్రాహ్మణీయ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా, సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పి జిల్లా నాయకులు ఉమేష్ మహారాజ్, జాంబవ చమార్, ఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు ఇత్వార్పేట్ లింగన్న, అంగుళి మాలజీ, ఉపాధ్యాయుడు బి.రత్నం, జిన్నా విజయ్, భీంసేన్ మహరాజ్, మామిడి గంగు, ఎం.ఆరాధ్య, మూలనివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అక్షరాస్యత పరీక్షకు సకాలంలో హాజరు కావాలి

అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సంతోష్ కుమార్

మహేశ్వరం, సెప్టెంబర్ 26,(ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద మహేశ్వరం మండలంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అక్షరాన్యత పరీక్షలు నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ సంతోష్ కుమార్ తెలిపారు. మండలంలోని 1864 మంది నిరక్షరాస్యులైన మహిళలకు 28 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించనున్నామని, గ్రామ సంఘం కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పాఠశాలల్లో ఈ పరీక్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి 3వ తరగతి పాస్‌తో సమానమైన సర్టిఫికేట్ అందజేస్తామని, ఈ సర్టిఫికేట్ ఆధారంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించే ఓపెన్ టెన్త్ రాసుకునే అవకాశం ఉంటుందని, టెన్త్ పాస్ అయిన తర్వాత ఓపెన్ ఇంటర్ రాసుకోవచ్చని తెలిపారు.పరీక్షల నిర్వహణ కోసం 7 మంది సూపర్‌వైజర్లను, 28 మంది ఇన్విజిలేటర్లను నియమించామని, పరీక్షలకు కావాల్సిన ప్రశ్నాపత్రాలు, రిజిస్ట్రేషన్ ఫారాలు, హాజరు పత్రాలు, పెన్నులు, పరీక్ష రాసే మహిళల జాబితాను సంబంధిత కేంద్రాలకు పంపించామని ఆయన వివరించారు.గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ఈ ఉల్లాస్ – అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

సమాజ అభ్యున్నతికి ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి, ప్రతినిధి
సెప్టెంబర్ 26(ప్రజా కలం):


వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, సామాజిక అన్యాయాలను ఎదురించి, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ఆమె ప్రదర్శించిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు.

వెనుకబడిన తరగతుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, సహాయ అధికారులు అమర్ జ్యోతి, అమర్నాథ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, టీఎన్జీవోస్ నాయకులు జావిద్ అలీ, రవి, రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు నామాల నగేష్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు కూర వేణుగోపాల్, వివిధ కుల సంఘాల నాయకులు ఆశన్న గౌడ్, ఇప్పపల్లి నరసింహులు, కుమ్మరి సాయిలు, మాణిక్యం, జై లాల్ నాయక్, గోరుకంటి రమేష్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మబద్ధమైన జీవితమే శ్రేయస్కరం: బౌద్ధ గురువు ధమ్మరఖ్ఖిత

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 26:

మూర్ఖులతో కలిసి నడవడం కంటే అడవిలోని ఏనుగులా ఒంటరిగా ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడమే శ్రేయస్కరమని బౌద్ధ గురువు ధమ్మరఖ్ఖిత గారు పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో మోక్షానంద బుద్ధ విహార్‌లో 'భాద్రపద పూర్ణిమ' (మధుర పౌర్ణమి) పురస్కరించుకుని ప్రత్యేక ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూర్వం వారణాసిలోని కోశాంబి నగర భిక్షువులు చిన్న వినయ నియమ వివాదంపై రెండు వర్గాలుగా విడిపోయి వాదోపవాదాలకు దిగారన్నారు. బుద్ధుడు వారికి సామరస్యాన్ని ప్రబోధించినా, అహంకారంతో ఆయన మాటను సైతం లెక్కచేయలేదని గుర్తుచేశారు. మనుషుల స్వార్థం, అహంకారం ఎంతటి వినాశనానికి దారితీస్తుందో వివరించడానికే బుద్ధుడు ఆ వివాదాలకు దూరంగా అడవికి వెళ్లారని చెప్పారు. అక్కడ ధ్యానంలో ఉన్న భగవానునికి ఒక ఏనుగు పండ్లను, ఒక కోతి తేనెపట్టును నిస్వార్థంగా దానంగా సమర్పించాయని... మూగజీవులు కనబరిచిన ఆ కారుణ్యానికి గుర్తుగానే ఈ రోజు "మధుర పౌర్ణమి"గా ప్రసిద్ధి చెందిందని ఆయన వివరించారు. ఇదే సందేశాన్ని బుద్ధుడు ధమ్మపదంలో స్పష్టం చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి రేకులపెల్లి రాజన్న అన్నదాన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో ఉపాసకులు భీంసేన్ మహరాజ్, జాంబవ చమార్, ఉమేష్ మహరాజ్, డి.ఎల్ లింగం, అంగుళి మాల, బి.రత్నం, లావణ్య, మమత మాల తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలు చిరస్మరణీయం

- భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది ఎమ్మెల్యే



వనపర్తి సెప్టెంబర్ 26 (ప్రజా కలం) చాకలి ఐలమ్మ జీవితం, ఆమె చేసిన పోరాటాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రజాకార్లు, భూస్వాముల దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచి, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడిన ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. చాకలి ఐలమ్మ త్యాగాలను, సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. సమాజంలో అన్యాయాలు, అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. మహిళా శక్తికి, ఆత్మగౌర వానికి చాకలి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని తెలిపారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఏ ఓ భానుప్రకాశ్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రమీల, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, పలువురు కౌన్సిలర్లు, ప్రజాసంఘాల నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందు--మర్కోడుకు బస్సు నడపాలి

ఆర్టీసీ డీఎంకు ఆళ్లపల్లి సర్పంచ్‌ల వినతి

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 26, ప్రజాకలం

ఇల్లందు ఆర్టీసీ డిపో నుంచి మర్కోడు గ్రామం వరకు నూతనంగా బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆళ్లపల్లి మండల సర్పంచ్‌లు శనివారం ఇల్లందు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. మర్కోడు, పరిసర



గ్రామాల ప్రజలు, విద్యార్థులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీఎం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు, వృద్ధులు, ఉద్యోగులు నిత్యావసరాల కోసం ఇల్లందుకు రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇల్లందు--మర్కోడు రూట్‌లో ఆర్టీసీ బస్సును వెంటనే నడపాలని కోరారు. దీనిపై డీఎం సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్‌లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల సర్పంచ్‌లు వాసం సుస్మిత, సుతారి రమాదేవి, కల్తి వెంకటేష్, మోకాళ్ల చంద్రశేఖర్తో పాటు ఇతర గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 293 డివిజన్ సూరారం--సోనియాగాంధీ నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సజ్జు ఖాన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా



ఆయన వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా షారిక్ ఇర్ఫాన్, సుఫియాన్, అద్నాన్, అమాన్, తౌసిఫ్, శంకర్, సుందర్, ఫైజుల్, ఫెరోజ్, సుఫియార్, ఫైయాజ్, జావి, షోకత్, మనోహర్, సోహైల్, సైఫ్, ఖాసిం, ఇర్ఫాన్, సల్మాన్, అన్వర్, అర్షద్, వషీఫ్, అలీ, సంతోష్, అస్లాం, రషీద్, ఉమర్, షోయబ్, ఇమాముద్దీన్, సాబీర్, ఖాజా జోస్లా, సంజీవ రావు, కిరాదార్, అముల్, షఫీ షాదాబ్, హుస్సేన్, సుహైల్, ఆజాద్, సమీర్, అమీర్ ఉల్లా, ఆసిఫ్, రిజ్వాన్, తాలిబ్, రౌఫ్, సంజయ్, అరవింద్, అవిరాష్, సాజిద్, మహతాబ్, అంబు, రాజు, జైరాం, జావేద్, ఖలీల్, ప్రభాకర్, ఓంకార్, వినాయక్, అలీమ్, లుక్మాన్, నసీర్, అర్జాద్, గఫ్ఫార్ ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నెరాజు, డీసీసీ సెక్రటరీ సంతోష్ ముదిరాజ్, డీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ షఫీ, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. షకీల్, ఎం.డి. ఫెరోజ్, షేక్ షరీఫ్, ఎండి. జబ్బర్, అఫాన్, గౌస్ భాయ్, డివిజన్ యూత్ నాయకులు మండవ శివ, సురేందర్ రెడ్డి, హసీనా, కుమారి, తదితరులు పాల్గొన్నారు.



జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

: సిపిఐ. సీపీఎం జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సత్యం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) భారత ఎన్నికల కమిషన్ స్వతంత్రతను ప్రజాస్వామికరణను బలహీనపరిచి నియంతృత్వంగా నిర్ణయాలు తీసుకుంటున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఐ, సిపిఎంల ఆధ్వర్యంలో జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను షాపూర్ నగర్, సాగర్ హోటల్ ఎదురుగా దగ్ధం చేశారు.ఈసందర్భంగా ఉమా మహేష్, సత్యంలు మాట్లాడుతూ... బిజెపి అధికారంలోకి వచ్చక దేశంలోని ఈడి, సిబిఐ ఎన్నికల కమిషన్ తమ స్వతంత్ర తను కోల్పోయి అధికార మోడీ, అమిత్షాల చెప్పు చేతుల్లో నడుస్తున్నట్లు గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలు ఉదాహరణగా కనిపిస్తున్నాయని, నేడు అది ఎన్నికల కమిషన్ సమావేశాల్లో ఇతర ఎన్నికల కమిషనర్లు గత 14 సమావేశాల్లో 10సార్లు వ్యతిరేకతను అభిప్రాయాలను చెప్పినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా జ్ఞానేశ్వర్ కుమార్ తన ఏకచత్రాధిపత్యం నిర్ణయాలను తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

ఇది దేశ ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వ సంస్థల యొక్క స్వతంత్రతను దెబ్బతీసినట్టే రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించిన జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రాజీనామా చేయకపోతే మరో ఉద్యమాన్ని చవిచూడాల్సి వస్తుందని అంతిమంగా ఇది ప్రధాని మోడీ, అమిత్షాలు మేము పవిత్రులం, అవినీతిపరులు కాదని చెప్పే బిజెపి నాయకులకు ఈ సంఘటన సరిపోతుందన్నారు. వారు నీతిగల అయితే, రాజ్యాంగాన్ని కాపాడుతున్న వాళ్లయితే వెంటనే జ్ఞానేశ్వర్ తో రాజీనామా చేయించి ప్రజల ఓట్లను తిరస్కరిస్తున్న సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాములు, సిపిఎం నాయకులు రాజశేఖర్ అంజయ్య, సిపిఐ నాయకులు బక్కరి మల్లేష్, రమేష్, గౌరీ శ్రీనివాస్, సిపిఎం నాయకులు శ్రీనివాసులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

ఐలమ్మ పోరాట స్ఫూర్తితో హక్కుల కోసం సంఘటితం కావాలి

పోచంపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి

సెప్టెంబర్ 26 (ప్రజా కలం)

తెలంగాణ వీరవనిత, ధైర్యసాహ సాలకు ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం నుంచి ఐలమ్మ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తదుపరి పట్టణం లోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జయంతి సభలో పలువురు నాయకులు, సంఘం ప్రతినిధులు ప్రసంగించారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటాన్ని వక్తలు స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఆమె చూపిన తెగువ నేటి



తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రజక సంఘం మండల అధ్యక్షుడు ఐతరాజు భిక్షపతి, మండల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ చేరాల ప్రకాష్ (Hon.), పట్టణ రజక సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ మాట్లాడుతూ ఐలమ్మ పోరాట చరిత్రను, ఆమె వీరోచిత గాథను వివరించారు. ఐలమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమలో నింపుకొని, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భావితరాలకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు విద్య, సామాజిక చైతన్యం, ఐక్యత ఎంతో అవసరమని అన్నారు.రజకులు ఐక్యంగా సంఘటితమై తమ రాజకీయ, విద్యా, సామాజిక హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు చింతల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి లింగాల మధు, మండల ఉపాధ్యక్షులు చేరాల లింగయ్య, గోరుగంటి రవీందర్, కోశాధికారి లింగాల సురేష్, సహాయ కార్యదర్శి చింతల ఉపేందర్, గరిసె జంగయ్య, బండురాల సుశీల, ముదిగొండ రాములు, ఎలుకరాజు వెంకటయ్య, సంగెం గణేష్, పెద్దిరెడ్డి గోపాల్, దోసపాటి రాజశేఖర్, ఎర్రబోతు మహేష్, గోరుగంటి దశరథ, యంజాల కృష్ణ, కలుకూరి పాండు, బుచ్చయ్య, రామచెర్ల నందయ్య, గోరుగంటి నరసింహ, గోరుగంటి బాలయ్య, అమనగంటి బాలరాజు, పగడాల యాదగిరి, లింగాల శ్రీనివాస్, పెద్దిరెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ బిఆర్ఎస్: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) మీరు గెలిపించిన ప్రజా ప్రతినిధిగా, మీ సేవకుడిగా ప్రజా సంక్షేమం కోసం ఎప్పుడు తాను అందుబాటులో ఉంటానని రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఏపీ వివేకనంద గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో 22ఆ నిషేధిత భూముల జాబితాలో చేర్చిన గాజులరామారం డివిజన్ లోని పలు కాలనీలను తొలగించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన కృషితో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం డివిజన్లోని మహదేవపురం, మల్లారెడ్డినగర్, చెన్నకేశవ నగర్ లను తొలగించి ప్రజల సమస్యలను తీర్చినందుకుగాను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బాధిత కాలనీల వాసులు ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పదేళ్ల కాలంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులను కల్పిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కే దక్కుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్, పుష్కలమైన త్రాగునీటి సరఫరా, చక్కని రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వంటి వసతులను కల్పించి ఎంతో అభివృద్ధి పరిచామని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు తనను మూడోసారి అఖండ మెజార్టీతో గెలిపించి ప్రజాసేవలో మరింత బాధ్యతను పెంచారని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాను. కొందరు స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ ఉనికి కోసం వెంపర్లాడుతూ కొబ్బరికాయలు కార్లలో పెట్టుకొని తిరుగుతూ ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి కొబ్బరికాయలకు, ఫోటోలకు ఫోజులిచ్చే నాయకులకు రాజకీయ మనుగడ ఉండదని కుత్బుల్లాపూర్ ప్రజలు ఇప్పటికే వారికి అనేకమార్లు డిపాజిట్ రాకుండా చిత్తచిత్తుగా ఓడగొట్టి ఇంటికే పరిమితం చేసిన వారికి బుద్ధి రావడం లేదన్నారు.

ఈకార్యక్రమంలో మహాదేవపురం కాలనీ వాసులు యాదవరావు, అడ్వకేట్ రవీందర్, ప్రభాకర్ రెడ్డి, అఫ్సర్, సింహాచలం, రంగారావు, పాడి వెంకట్ రెడ్డి, ప్రవీణ్, రాజ్, గణపతి రాయుడు, భాస్కర్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొనగా మల్లారెడ్డి నగర్ వాసులు దయాకర్ రెడ్డి, సికిందర్ రావు, హనుమంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సుబ్బిరామిరెడ్డి, శ్యామ్, బ్రహ్మం, కొండలరావు, పాండురంగారావు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చెన్నకేశవ నగర్ వాసులు సారా శ్రీనివాస్ గౌడ్, భైరెడ్డి రాజేందర్రెడ్డి, కార్తీక్, హరి, నాయుడు, తిరుమలేష్, రవికుమార్, లక్ష్మణరావులతో పాటుగా స్థానిక బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ్ రామిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, అంజన్ గౌడ్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



బొమ్మలరామారం,సెప్టెంబర్ 26 (ప్రజా కలం)

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని సంఘం అధ్యక్ష కార్యదర్శులు అన్నారు శనివారం రోజున బొమ్మలరామారం మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా,భూమి,భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని,తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు.వారి పోరాటాలు,ఆశయాలు అందరికి తెలియాలని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నమని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు, పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కట్ట శ్రీకాంత్ గౌడ్,దొమ్మాట శంకర్, మాజీ సర్పంచులు ఎలబోయిన బిక్షపతి,శంకర్,మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భారత్, లింగయ్య,రాములు, బిక్షపతి, వెంకటేష్, హరి, విజయ్, రాములు,మహేశ్, శ్రీరాములు, బండి రాజు గౌడ్,వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బాలాజీ నగర్‌లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ గణేష్ నవరాత్రుల్లో భాగంగా నిజాంపేట్‌లోని బాలాజీ నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ధూళిపాళ్ల రాజేష్, స్థానిక నాయకులు కోలన్ నరసింహారెడ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర చారి, వినయ్, శివయ్య, రామారావు, శ్రీనివాస్ రావు, సురేష్, కృష్ణ, నాయుడు తదితరులతో పాటు స్థానిక కాలనీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం

:మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజాకలం/ప్రతినిధి)

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గాజులరామారం



చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువత ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఇంద్రసేనారెడ్డితో పాటు రజక సంఘం నేతలు శివరాజ్, రాచకొండ బాలరాజు, యాదగిరి, సత్తయ్య, నరసింహ, రవి, రాచకొండ మురళి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

నేటి తరానికి ఆదర్శం



హైదరాబాద్, సెప్టెంబరు 26 (ప్రజా కలం ప్రతినిధి):

దొరల అహంకారాన్ని ఎదిరించి, భూమి కోసం పోరాడి, పేదల పక్షాన నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి దత్తాత్రేయ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నిరంకుశ పాలన, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా పోరాడి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు. హక్కుల కోసం వెనుకడుగు వేయకుండా పోరాడిన ఆమె ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక అన్యాయాలను ప్రశ్నిస్తూ మహిళలు కూడా హక్కుల కోసం పోరాడగలరని ఐలమ్మ తన కార్యాచరణ ద్వారా నిరూపించారని తెలిపారు. సాయుధ పోరాట చరిత్రలో ఆమె పాత్ర చిరస్మరణీయమని అన్నారు.ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దత్తాత్రేయ పిలుపునిచ్చారు.

రజకుల సమస్యలను పరిష్కరించాలి

రజకులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని, ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని దత్తాత్రేయ ప్రభుత్వాన్ని కోరారు. మేడిపల్లిలో రజకులకు కేటాయించిన భూమిలో భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని, రజక విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. రజకులు నిత్యం నీటిలో మురికి బట్టలు ఉతకడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి వైద్య పథకం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద, బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి మల్లంపేట రమేష్ రామ్, తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ నర్సింహా, ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్, పి. కిషన్, శ్రీధర్, కె. నర్సింగ్‌రావు, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

- కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఊరేగింపులను పర్యవేక్షించిన జగ్గారెడ్డి
- తెల్లవారుజామున 6 గంటల వరకు నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన
- రూ.21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ దక్కించుకున్న జగ్గారెడ్డి



సంగారెడ్డి, సెప్టెంబరు 26 (ప్రజా కలం):

సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గణేశ్ విగ్రహాల ఊరేగింపులను జగ్గారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఊరేగింపు మార్గాల్లో కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకున్నారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు నిర్వాహకులతో ఎప్పటికప్పుడు మాట్లాడారు. జగ్గారెడ్డి తన భార్య నిర్మల, కుమార్తె జయ చైతన్యరెడ్డి, కుమారుడు భరత్ సాయిరెడ్డితో కలిసి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులతో మమేకమై ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలను శనివారం తెల్లవారుజామున 6 గంటల వరకు కింది బజార్ చెరువు వద్ద దగ్గరుండి పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గణేశ్ విగ్రహాలు క్రమపద్ధతిలో నిమజ్జనం అయ్యేలా అధికారులు, నిర్వాహకులతో సమన్వయం చేశారు.



రూ.21 లక్షలకు లడ్డూ వేలం

చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలంలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. రూ.21 లక్షలకు లడ్డూను ఆయన దక్కించుకున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల తరఫున లడ్డూను వేలంలో పొందినట్లు జగ్గారెడ్డి తెలిపారు. నిమజ్జన వేడుకల్లో ప్రముఖ గాయకుడు జంగిరెడ్డి ఆలపించిన భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, బ్యాండ్ ట్రూపుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తుల నందడి నెలకొనగా, ఉత్సవ వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.

మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ నూతన అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 26 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షురాలిగా ఎంపికైన చిగురింత పారిజాత నరసింహారెడ్డి ఈరోజు టీకేఆర్ కళాశాలలో మహేశ్వరం మాజీ శాసన సభ్యులు, సీనియర్ నేత తీగల కృష్ణారెడ్డిని, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ డా. తీగల అనిత హరినాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో రంగారెడ్డి జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి



బలంగా తీసుకెళ్లాలని, కార్యకర్తలను సమాయత్తం చేస్తూ ముందుకు సాగాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి, నాయకులందరినీ కలుపుకొని పోవడానికి తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సీనియర్ నేతల మార్గదర్శకత్వంలో జిల్లాలో పార్టీని అగ్రపథంలో నిలిపేందుకు శ్రమిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం: వంటేరు ప్రతాప్‌రెడ్డి

చాకలి ఐలమ్మకు వంటేరు ఘన నివాళి

ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి: వంటేరు



గజ్వేల్:26 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి):

వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రజ్ఞాపూర్‌లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు,పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రజక సంఘం నాయకులు,టెంట్ హౌస్ నర్సింలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు.

‘మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్’ పాట విడుదల

సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఆవిష్కరణ.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 26.

‘మళ్లా రావాలి సార్ మీరే కేసీఆర్’ పూర్తి పాటను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శనివారం సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. జొన్నోజి క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ పాటకు జొన్నోజి నాగులు రచన అందించారు.



ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, రాష్ట్ర అభివృద్ధిలో మాజీ సీఎం కేసీఆర్ పాత్రను ప్రతిబింబించేలా పాటను రూపొందించారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాటను ఆదరించాలని కోరారు. పాట రచయిత జొన్నోజి నాగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జొన్నోజి క్రియేషన్స్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అయ్యగల్ల రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ పాటను జొన్నోజి క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.

చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 26.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ



సందర్భంగా మండల అధ్యక్షుడు వడ్లకొండ బిక్షపతి మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనితగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, మండల ఉపాధ్యక్షుడు స్వామి, ప్రధాన కార్యదర్శి నర్సింలు, కార్యదర్శి నవీన్, సోషల్ మీడియా కార్యదర్శి స్వామి, ధర్మ సమాజ పార్టీ మండల కన్వీనర్ గూని నందు, కాంగ్రెస్ యువజన నాయకుడు స్వామి, కళాకారుడు ఎండి ఇసాక్, యూసుఫ్, బుధవ్వ, జనసేన మండల అధ్యక్షుడు శ్రీకాంత్, రజక సంఘం సభ్యులు రాజు, చక్రి, మహేందర్, కరుణాకర్, మల్లయ్య, రజక కుల బాంధవులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పురోగతి, భూసేకరణపై కమిషనర్ సమీక్ష

భూసేకరణ, టిడిఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి..

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు



మల్కాజిగిరి, సెప్టెంబరు 26 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, భూసేకరణ, టిడిఆర్ జారీ ప్రక్రియపై కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష నిర్వహించారు. టౌన్ ప్లానింగ్, ప్రాజెక్ట్స్, భూసేకరణ, న్యాయ విభాగాల అధికారులతో సమావేశమైన ఆయన పెండింగ్ అంశాలను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేసి, భూయజమానులు, సంబం ధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే భూయజమానులు టిడిఆర్‌కు సమ్మతి తెలిపిన ప్రాంతాల్లో అవసరమైన పత్రాలు, ఇతర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి టిడిఆర్ జారీ చేయాలని ఆదేశించారు. టిడిఆర్ జారీ పూర్తయిన ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అక్రమ నిర్మాణాలు గుర్తించిన వెంటనే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, రహదారులు, ఫుట్‌పాత్‌లు, ప్రభుత్వ స్థలాలు, ప్రజా వినియోగ ప్రాంతాల్లో ఆక్రమణలకు తావులేకుండా చూడాలని సూచించారు. అక్రమ నిర్మాణాలపై అందే ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూసేకరణ, టిడిఆర్, ప్రాజెక్టుల అమలు అంశాల్లో టౌన్ ప్లానింగ్, ప్రాజెక్ట్స్, భూసేకరణ, న్యాయ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ప్రాజెక్టులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా ప్రతి దశను పర్యవేక్షించాలని ఆదేశించారు.సమావేశంలో చీఫ్ ఇంజినీర్ బి.ఎల్. శ్రీనివాస్ రావు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, అదనపు చీఫ్ సిటీ ప్లానర్ రంజిత్ కుమార్, ప్రాజెక్ట్స్ ఈఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ సీపీ కృష్ణమోహన్, శ్రీనివాస్ యాదవ్, ఏసీపీ నరేష్, డీఈ రవీందర్, ఎల్ఏఓ సరిత, జోసీ లీగల్ రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

రెండు లక్షల ఐదు వేలకు లడ్డూను దక్కించుకున్న టిఆర్ఎస్ నేత సాయికుమార్ రెడ్డి

పటాన్ చెరు, సెప్టెంబర్ 26 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్ చెరు పట్టణ కేంద్రంలో ఓ వినాయక మండపం వద్ద నిర్వహించిన వేలంపాటలో టిఆర్ఎస్ నేత,కల్వకుంట్ల కవిత అనుచరుడు వై.సాయి కుమార్ రెడ్డి 2లక్షల 5 వేలకు లడ్డూను డివిజన్ కేంద్రంలో శుక్రవారం రాత్రి శ్రీనగర్ కాలనీలోని జై గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంలో వై.సాయి కుమార్ రెడ్డి రెండు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలకు దక్కించుకోవడంతోపాటు గత నాలుగు సంవత్సరాలు సైతం వరుసగా లడ్డును దక్కించుకున్నాడు. 2023లో ఒక లక్ష పది వేలు,2024లో తొంబై ఐదు వేలు,2025లో ఒక లక్ష ఇరవై మూడు వేల రూపాయలకు దక్కించుకొని హ్యాట్రిక్ సాధించడం విశేషం. దాంతో పాటు శుక్రవారం జరిగిన వేలం పాటలో రెండు లక్షల ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలకు లడ్డూను దక్కించుకొని, తన రికార్డును తానే బద్దలు కొట్టడం విశేషం. ఈ సందర్భంగా సాయికుమార్ రెడ్డి మాట్లాడుతూ.గణపయ్యపై ఉన్న భక్తి, నమ్మకంతోనే ప్రతి ఏడాది వేలంలో పాల్గొంటున్నానని తెలిపారు. గణపయ్య ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనంగా అన్నదానం

ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: రజక సంఘం నాయకులు

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా కలం ప్రతినిధి):

వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా సిద్దిపేట రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు భూంపల్లి లింగస్వామి,నారాయణరావుపేట శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు.అన్యాయాన్ని ఎదిరించి హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని



పిలుపునిచ్చారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రజక సంఘం సభ్యులు, నాయకులు,సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాజలింగం,కనకరాజు, వైకుంఠం,శ్రీనివాస్,యాదగిరి, పోచయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



మాచిన్ పల్లిలో పోషణ మాసం వేడుకలు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 26.

ఇందుప్రియాల్ సెక్టార్ పరిధిలోని మాచిన్ పల్లి మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపసర్పంచ్ పెద్దోళ్ల కవిత, అంగన్‌వాడీ టీచర్లు రాధిక, పద్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గిరిజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా గిరిజ మాట్లాడుతూ పిల్లల పోషణ, సమగ్ర బాలల అభివృద్ధి, ప్రాథమిక విద్య ప్రాధాన్యతను వివరించారు. అంగన్‌వాడీ నుంచి ప్రాథమిక పాఠశాలలకు పిల్లల సాఫీ మార్పిడి ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, తల్లి–బిడ్డ ఆరోగ్య సంరక్షణలో తొలి 1000 రోజుల ప్రాధాన్యతను వివరించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించి అదనపు పోషకాహారం ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం పాల్గొన్న వారితో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్పర్లు, పొట్టేళ్ల దినాకర్, సంగం నవీన్, బంగి గళ్ల శివలింగం, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి

మహేశ్వరం సెప్టెంబర్ 26 (ప్రజా కలం)


తెలంగాణ వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహోన్నత మహిళ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె త్యాగం, తెగువ నేటి తరానికి, ముఖ్యంగా మహిళలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొని ఐలమ్మకు నివాళులు అర్పించారు.



చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి అనుసరణీయం - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు సెప్టెంబర్ 26 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరాలకు అనుసరణీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని..పటాన్చెరు డివిజన్ పరిధిలోని రజక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగినసాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్,రజక సంఘం అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



బీర్‌పూర్ : రీ సర్వే పనులను పకడ్బందీగా వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. మండలంలోని మోతీనగర్, డొంకేశ్వరం గ్రామాలలో నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీసర్వే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీసర్వే పూర్తి అయిందని, ఇంకా ఎంతమేర చేపట్టాల్సి ఉందని రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేనంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంలో రీసర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తి అయిన అనంతరం భూవివరాలను ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు. మొదట గ్రామబౌండరీపై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేయర్ కలిసి రీసర్వే చేస్తారని, తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీసర్వే నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో మొదటివడతగా 70గ్రామాల్లో రీసర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీ సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని అన్నారు. అనంతరం మండలంలోని తుంగూర్ గ్రామంలోగల కేజీబీవీ పాఠశాలను తనిఖీచేశారు. వంటలను, కిచెన్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. నాణ్యమైన, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయులు బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసుదన్, తహసీల్దాల్ సుజాత, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో నాగభూషణం, రెవెన్యూ పరిశీలకులు శ్రీనివాస్, సర్వేయర్ దయాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలలో జిల్లా కలెక్టర్ పర్యటన

సిద్దిపేట : కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ములుగు మండలం కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మరియు గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి పరిధిలోగల మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ లకు ఆర్ అండ్ ఆర్ కాలనీల సమస్యలు చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని, నిర్వాసితులకు సంబంధించిన పరిహారం, పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, ఇళ్ల స్థలాలు, ఇతర పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధించిన బడ్జెట్ మంజూరు కాగానే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రయోజనాలు అర్హత మేరకు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో చెరువు పక్కన నిర్మాణం చేపడుతున్నారని చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బౌండరీ లు ఫిక్స్ చెయ్యాలని, దీనికి ఆనుకొని ప్లాట్స్ చెయ్యకూడదని ములుగు తహసిల్దార్ ను ఆదేశించారు.ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితుల పునరావాసం కోసం భూ సేకరణ చేసి ఎవ్వరికి కేటాయించకుండా, ఎలాంటి నిర్మాణం చేపట్టని భూములను వెంటనే అధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇట్టి స్థలాలు ఆక్రమణకు, మరియు ఎలాంటి పంటలు వెయ్యకుండా ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఆయా మండల తహశీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా అర్ అండ్ ఆర్ కాలనీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



గర్భిణీలు, బాలింతలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

వడ్డేపల్లిలో సెక్టార్ స్థాయి పోషణ మాసోత్సవాలు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 26.

తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తుందని సూపర్‌వైజర్ షబానా, సర్పంచ్ రేణుక రాజాగౌడ్ అన్నారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

శనివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ స్థాయి పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భధారణ ప్రారంభం నుంచి బిడ్డకు 1,000 రోజుల వరకు పౌష్టికాహారం ఎంతో కీలకమని తెలిపారు.పోషకాహార లోపం ఉన్న తల్లి, బిడ్డలను గుర్తించి వైద్యుల సూచనల మేరకు అదనపు పోషకాహారం అందిస్తామని పేర్కొన్నారు. గర్భిణీలు మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు జీనత్, స్వప్న, ఆశ కార్యకర్త బాలమణి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

బద్వేలు : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రామాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ఘనంగా సన్మానించారు.చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదలతో పాటు విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం, చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించడం, విద్యకు పునాది వేయడం వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో బద్వేల్ ఒఒఅ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి, బద్వేల్ టౌన్ అధ్యక్షుడు దరిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, అంగన్‌వాడీ సమన్వయకర్త మనోహర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చెన్నయ్య, బ్రహ్మయ్య, తమ్మిశెట్టి రమణ, కార్యదర్శి మోహన్ రెడ్డి, జనసేన నాయకుడు రమణయ్య, నాగిరి, ఇమ్రాన్ షేక్, ఓబీసీ మోర్చా నాయకుడు శ్రీను, యువ నాయకుడు భరత్, మహిళా నాయకురాలు ధనలక్ష్మి, వెంకటేష్, రామాయణపు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.సూపర్ వైసర్ లు మాధవి, చంద్రకళ, రత్నకుమారి తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

సంక్షోభంలో విద్యుత్ రంగం

హైదరాబాద్ : తెలంగాణలో విద్యుత్ రంగం మరోమారు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలోని కీలకమైన థర్మల్ పవర్ స్టేషన్లలో తలెత్తిన బొగ్గు కొరత, జల విద్యుత్ ఉత్పత్తిలో మందగమనం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెను సవాల్‌గా మారుతున్నాయి. ఎన్నికల హామీల అమలుతో పాటు పారిశ్రామిక, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాల్సిన తరుణంలో ఈ పవర్ క్రైసిస్ సర్కార్‌కు తీవ్ర తలనొప్పిగా మారుతోంది.రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. మొత్తం 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు లేకపోవడంతో కేవలం 800 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతోంది. దీనికి తోడు నాణ్యత లేని బొగ్గును వాడవలసి రావడం వల్ల ప్లాంట్‌లోని రెండు యూనిట్లలో తీవ్ర సాంకేతిక లోపాలు తలెత్తి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ఉత్పత్తి జరగాలంటే థర్మల్ ప్రాజెక్ట్‌లలో కనీసం 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాలి. అయితే, యాదాద్రి ప్లాంట్‌లో ప్రస్తుతమున్న నిల్వలు కేవలం మూడు నుంచి నాలుగు రోజులకు మాత్రమే సరిపోతాయని అధికారిక వర్గాలు చెప్తున్నాయి. దీన్ని బట్టి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాలపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సింగరేణి కాలరీస్ వద్ద తగినంత బొగ్గు నిల్వలు, బ్లాకులు



అందుబాటులో లేకపోయినప్పటికీ, కేవలం జీ9 గ్రేడ్ బొగ్గును మాత్రమే వినియోగించే టెక్నాలజీతో యాదాద్రి ప్లాంట్‌ను ఎందుకు నిర్మించారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న ఈ నిర్ణయాల వల్లే రవాణా భారం పెరిగి, నేడు బొగ్గు కొరత ఏర్పడిందని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.మహానది కోల్ కీలిమిటెడ్, కోల్ ఇండియా నుంచి అదనంగా 5 మిలియన్ టన్నుల బొగ్గును కేటాయించాల్సిందిగా ఆగస్టు నెలలోనే టీజీ జెన్కో కేంద్ర ప్రభుత్వానికి, కోల్ ఇండియాకు లేఖ రాసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అధికారులు వెల్లడించారు. సెప్టెంబర్ చివరి నాటికి తగినంత బొగ్గును సమకూర్చుకోకపోతే మిగతా ప్రాజెక్టులు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొనే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి తక్షణమే బొగ్గును కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దసరా పండుగ నాటికి యాదాద్రి ప్లాంట్‌లో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని స్పష్టం చేశారుమరోవైపు ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు రేవంత్ సర్కార్ దేశంలోని వివిధ బొగ్గు సరఫరా సంస్థలతో ముమ్మర చర్చలు జరుపుతోంది. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యుత్ సంక్షోభాన్ని సమర్థవంతంగా అధిగమించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకుంటుందనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది.

ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం

హైదరాబాద్ : రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, ఎమ్మెల్సీ పరిధిలోని కీలక నేతలు హాజరై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్న వేళ, అర్బన్ ఓటర్లతో పాటు విద్యావంతులు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రియ నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు సమన్వయ లోపం లేకుండా ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకత్వం, కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది. వరంగల్–ఖమ్మం– నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల బీజేపీ ఇన్‌చార్జ్‌గా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని నియమించారు. హైదరాబాద్–మహబూబ్‌నగర్– రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా సీనియర్ నేత మల్క కొమురయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియోజకవర్గాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన అంశం. దీన్ని గుర్తించిన బీజేపీ అధిష్టానం, ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు ముగిసిన వెంటనే, సంబంధిత నియోజకవర్గాల పరిధిలో జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఉద్యమ రూపంలో చేపట్టాలని నిర్ణయించారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, పట్టభద్రులను పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేర్పించడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలకు టార్గెట్లు నిర్దేశించనున్నారు.మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి ఉన్న బలమైన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకునే దిశగా 5 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల కోసం ప్రత్యేక ఇన్‌చార్జ్‌లను బీజేపీ నియమించింది. ఈ 5 కార్పొరేషన్ల పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక కమిటీలు దృష్టి సారించనున్నాయి. వార్డు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, ప్రజలతో నిరంతరం మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించడం ఈ కమిటీల ప్రధాన బాధ్యత.రాష్ట్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు పూర్తి సమన్వయంతో కదం తొక్కితేనే ఆశించిన ఫలితాలు

సఖి కేంద్రం సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్

కరీంనగర్ : మహిళలకు రక్షణ, న్యాయ సహాయం, కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సేవలను అందిస్తున్న సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ సూచించారు. శుక్రవారం ప్యానల్ అడ్వకేట్లతో కలిసి కరీంనగర్ సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఆయన, కేంద్రంలో నమోదవుతున్న కేసులు, బాధితులకు అందుతున్న న్యాయ సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, కేసు ఫైళ్లు, రికార్డులను పరిశీలించి, కేసుల పురోగతిపై సమీక్షించారు. షెల్టర్ రూమ్, కౌన్సెలింగ్ గదులు, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో పాటు బాధితులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్, సఖి కేంద్రం ద్వారా దాఖలయ్యే గృహహింస కేసులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు, లీగల్ కౌన్సిల్, సఖి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. బాధితుల గోప్యతను కాపాడుతూ వారి హక్కులు, అందుబాటులో ఉన్న న్యాయ పరిహారాలపై అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సహాయం అవసరమైన బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, ప్యానల్ అడ్వకేట్లు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, సి. హెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దామెర లక్ష్మి, లీగల్ కౌన్సిలర్ ఎన్. సంధ్యారాణి, సోషల్ కౌన్సిలర్ రేణుక, కేస్ వర్కర్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.